REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



జీవించేందుకే మనిషి తినాలి

సమాజ సంక్షేమానికి జీవించాలి

- డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ :

janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 7013030690

సంపుటి : 4 | సంచిక : 276 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 20-04-2025 | పేజీలు : 7





జీవించేందుకే మనిషి తినాలి

సమాజ సంక్షేమానికి జీవించాలి

- డాక్టర్ బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

## పాఠకులకు విజ్ఞప్తి

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ :

janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 7013030690

సంపుటి : 4 | సంచిక : 276 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 20-04-2025 | పేజీలు : 7


# జిల్లాకో సైబర్ పోలీస్ స్టేషన్

- రాష్ట్రంలో కొత్తగా మరో 10 పీఎస్‌లు
- మహిళలు, చిన్నారుల భద్రతే ప్రభుత్వ ధ్యేయం: అనిత
- గోరంట్ల మాధవ్ విషయంలో పొరపాటు వల్లే 11 మంది సస్పెన్షన్
- పల్నాడులోని 40 గ్రామాల్లో ఇంకా ఫ్యాక్షన్ మూలాలు: హోం మంత్రి అనిత



**గుంటూరు, ఏప్రిల్ 19 (జనస్వరం) :** రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన అదనంగా మరో 10 పోలీస్ స్టేషన్‌లు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఇటీవల గుంటూరులో జరిగిన గోరంట్ల మాధవ్ ఘటన నేపథ్యంలో శనివారం ఆమె గుంటూరు రేంజ్ పరిధిలోని ఆయా జిల్లాల ఎస్పీలు ఏఆర్ దామోదర్(ప్రకాశం), తుషార్ డూడీ(బాపట్ల), సతీశ్ కుమార్ (గుంటూరు), కె శ్రీనివాసరావు (పల్నాడు), డీఎస్పీలతో గుంటూరు ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి ఆధ్వర్యంలో ఆమె నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. అనారోగ్య కారణాలతో నెల్లూరు ఎస్పీ కృష్ణకాంత్ సమావేశానికి రాలేదు. సమీక్ష అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. 'పెరుగుతున్న జనాభా ఆధారంగా సిబ్బంది సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉంది. పోలీస్ స్టేషన్ల ఆధునికీకరణపై ప్రత్యేకంగా దృష్టి పెడతాం. డ్యూటీ చేసే పోలీసులకు వసతులు కల్పిస్తాం. దీనిలో భాగంగా సిబ్బంది నివాసాలను దృష్టిలో పెంచుకుని ఇప్పటికే 8 ఎకరాలు కావాలని సీఆర్‌డీఏ అధికారులను కోరాం. మహిళలు, చిన్నారులు, ప్రజల భద్రతే కూటమి ప్రభుత్వ ధ్యేయం. ప్రకాశంలో సైబర్ క్రైం జీరో. సైబర్ క్రైంపై ఎస్పీ దామోదర్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు ప్రజల్లో విస్తృతంగా ప్రచారం కల్పించడం వల్లే ఇది సాధ్యమైంది. అదేవిధంగా బాపట్ల ఎస్పీ తుషార్ డూడీ సైబర్ క్రైంపై ప్రత్యేక దృష్టి సారించి ఆయా కేసుల్లో పెద్ద మొత్తంలో సొత్తు రికవరీ చేసి బాధితులకు అందించారు. పోక్సో కేసులను వేగంగా దర్యాప్తు చేసి శిక్షపడేలా చేస్తున్నామన్నారు. పోలీసులు, ప్రాసిక్యూషన్ అధికారులు సమ న్వయంతో పని చేయడం వల్లే ఇది సాధ్యమైంది. పోలీసులు ఛేదిస్తున్న కేసుల్లో 70 శాతం సీసీ కెమెరాల ద్వారానే సాధ్యమవుతున్నట్లు పోలీస్ అధికారులు చెప్పారు. ప్రతి జిల్లా ఎస్పీ పరిధిలో 5-10 వేల సీసీ కెమెరాలను ఏర్పాటు చేయవలసిందిగా లక్ష్యం నిర్దేశించాం. ఇళ్లు, దుకాణాలు, ప్రైవేట్ పాఠశాలల వద్ద కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను కోరుతున్నాం. కోటప్పకొండలో డ్రోన్ వల్లే ఎక్కడా చిన్న ఇబ్బంది రాకుండా నిఘా సాధ్యమైంది. బాపట్ల సూర్యలంకకు ప్రతి శని, ఆదివారాల్లో పర్యాటకుల తాకిడి ఎక్కువైయింది. వారికి ఇబ్బంది కలగకుండా వీకెండ్‌లో పటిష్ఠ నిఘా ఏర్పాటు చేస్తున్నాం. అక్కడ కూడా డ్రోన్‌లతో నిఘా పెంచాం. అంతేగాక ఐజీ, ఎస్పీ సూచనల మేరకు గజ ఈతగాళ్లను గుర్తించి ఎస్డీఆర్ఎఫ్ ద్వారా ప్రత్యేక శిక్షణ ఇప్పించి రెస్క్యూలో మరిన్ని మెళకువలు నేర్పిస్తాం. మాజీ మంత్రి రోజా వంటి వైసీపీ నాయకుల అసభ్యకర వ్యాఖ్యలు, విమర్శల తీరు వారి సంస్కారానికి నిదర్శనం. పోలీస్ విభాగంలోని సాంకేతిక బృందాలకు మరింత నైపుణ్యమందించి పటిష్ఠంగా మారుస్తాం. ప్రైవేట్ బృందాల సహకారం తీసుకుని సైబర్ నేరాలను నియంత్రిస్తాం. కానిస్టేబుల్ నుంచి అధికారుల వరకు ఎవరికీ పదోన్నతుల విషయంలో అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటాం. కానిస్టేబుళ్ల ప్రమోషన్‌ల విషయంలో నెలకున్న సందిగ్ధతకు కూడా త్వరలోనే తెరదించుతాం. సూపర్ న్యూమరీ పోస్టులపైన కూడా దృష్టి పెడతాం. గత ఐదేళ్లలో పోలీసు రిక్రూట్‌మెంట్ జరగలేదన్నారు. కానిస్టేబుల్ పోస్టులకు సంబంధించి సమస్యలను అధిగమించి 6 వేల మంది నియామకం చేపడుతున్నామన్నారు. ఏ శాఖకు చెందిన వారో కూడా చెప్పకుండా గత ఐదేళ్లు మహిళా పోలీసుల్ని సేవలు వినియోగించుకున్నారు. వాటిని సరిచేస్తాం. గోరంట్ల మాధవ్ విషయంలో పోలీసుల పొరపాటు ఉండటం వల్లే 11 మందిని సస్పెండ్ చేశాం. భవిష్యత్తులో అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండటానికే సమీక్షా సమావేశం నిర్వహించాం. వైసీపీ నాయకులు పోలీసులను కూడా బెదిరించి అప్పర్ హ్యాండ్ తీసుకోవాలనుకుంటున్నారు. ఏ ఆడపిల్లను వేధించినా, దూషించినా కూటమి ప్రభుత్వం ఒకేలా స్పందిస్తుంది. పల్నాడు ప్రాంతంలో ఇంకా ఫ్యాక్షన్ మూలాలు ఉన్నాయి. మూలాలు ఉన్న 40 గ్రామాలను గుర్తించి ఆయా గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాం' అని అనిత తెలిపారు.

# 29న సీఎం రాక

- 30న చందనోత్సవం నాడు సింహాద్రి అప్పన్నకు పట్టువస్త్రాల సమర్పణ
- నగరంలో పలు ప్రాజెక్టులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభింపజేసేందుకు అధికారుల ఏర్పాట్లు
- జాబితాలో మల్టీ లెవెల్ కారు పార్కింగ్ బిల్డింగ్ 'ది డెక్', హెలికాప్టర్ మ్యూజియం



**విశాఖపట్నం, ఏప్రిల్ 19 (జనస్వరం) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 29న విశాఖపట్నం రానున్నారు. 30వ తేదీన సతీమణితో కలిసి సింహాచలం వరాహ లక్ష్మీనృసింహస్వామి నిజరూప దర్శనం చేసుకుంటారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేయించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) ముఖ్యమైన రెండు ప్రాజెక్టులను పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేసింది. అందులో ఒకటి...సిరిపురంలోని ఉద్యోగ భవన్ ముందు నిర్మించిన మల్టీ లెవెల్ కారు పార్కింగ్ భవనం 'దిడెక్'. ఇది పేరుకు కారు పార్కింగ్ భవనమే అయినప్పటికీ అందులో రాష్ట్ర ప్రభుత్వం రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్‌ను ఏర్పాటుచేయాలని నిర్ణయించింది. దానికి కేటాయించగా మిగిలిన స్థలం ఐటీ సంస్థలకు ఇవ్వనున్నారు. మొత్తం 1.72 ఎకరాల స్థలంలో రూ.87.5 కోట్లతో 11 అంతస్థుల భవనం అధునాతనంగా నిర్మించారు. బేస్‌మెంట్‌లో మూడు అంతస్థులు, ఆపైన ఒకటి, రెండు అంతస్థులు (మొత్తం ఐదు అంతస్థులు) పార్కింగ్‌కు కేటాయించారు. వీటి విస్తీర్ణం 1.9 లక్షల చదరపు అడుగులు. వీటిలో 430 కార్లు, 400 ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసుకోవచ్చు. గ్రౌండ్ ఫ్లోర్‌ను వాణిజ్య అవసరాలకు కేటాయిస్తారు.

**బీచ్‌రోడ్డులో హెలికాప్టర్ మ్యూజియం**

తూర్పు నౌకాదళంతో కలిసి వీఎంఆర్‌డీఏ ఆర్‌కే బీచ్‌లో 'యుహెచ్-3హెచ్' హెలికాప్టర్‌ను మ్యూజియంగా మార్చింది. ఇది సీ హ్యారియర్ మ్యూజియానికి, టీయూ 142 మ్యూజియానికి మధ్యన ఉంటుంది. నేవీలో సేవల నుంచి విరమించిన హెలికాప్టర్‌ను తీసుకొచ్చి రూ.2.2 కోట్లతో మ్యూజియంగా మార్పు చేసింది. ఇది పూర్తయి మూడు నెలలు కావస్తోంది. దీనిని కూడా సీఎం చంద్రబాబు చేతులు మీదుగా ప్రారంభించనున్నారు. ఇంకా మరికొన్ని కార్యక్రమాలు కూడా నిర్వహించాలని అధికారులు భావిస్తున్నారు.

# విశాఖ నగరిపై కూటమి జెండా

- మేయర్‌పై నెగ్గిన అవిశ్వాస తీర్మానం
- తీర్మానానికి 74 మంది మద్దతు
- సమావేశాన్ని బహిష్కరించిన వైసీపీ
- 26న డిప్యూటీ మేయర్లపై అవిశ్వాస తీర్మానం!

**విశాఖపట్నం, ఏప్రిల్ 19 (జనస్వరం) :** గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) మేయర్ గొలగాని హరివెంకటకుమారిపై కూటమి కార్పొరేటర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. జీవీఎంసీ ఇన్‌చార్జి కమిషనర్, జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎంఎన్ హరేంధిర ప్రసాద్ అధ్యక్షతన శనివారం జరిగిన కౌన్సిల్ ప్రత్యేక సమావేశానికి టీడీపీ, జనసేన, బీజేపీలకు చెందిన 63 మంది కార్పొరేటర్లు, 11 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు(ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ) మొత్తం 74 మంది సభ్యులు హాజరయ్యారు. వైసీపీకి చెందిన 31 మంది కార్పొరేటర్లు, సీపీఐ, సీపీఎంలకు చెందిన ఒక్కొక్క కార్పొరేటర్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్టు ప్రకటించారు. సమావేశం నిర్వహించేందుకు అవసరమైన కోరం ఉండడంతో అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ నిర్వహిస్తున్నట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. అవిశ్వాస తీర్మానానికి మద్దతు తెలిపేవారు చేతులు ఎత్తాలని కోరగా 63 మంది కార్పొరేటర్లు, 11 మంది ఎక్స్‌అఫీషియో సభ్యులు చేతులు ఎత్తారు. అవిశ్వాస తీర్మానాన్ని వ్యతిరేకించేవారు చేతులు ఎత్తాలని కలెక్టర్ కోరగా ఎవరూ స్పందించలేదు. దీంతో మేయర్‌పై అవిశ్వాస తీర్మానం నెగ్గినట్టు కలెక్టర్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో మేయర్ పీఠం కూటమి పరంకానుంది. కాగా, డిప్యూటీ మేయర్లపై అవిశ్వాస తీర్మానం కోసం ఈనెల 26న కౌన్సిల్ సమావేశం జరగనుంది.



## జీవితం - వి"చిత్రం"




## ఈ రోజు పంచాంగం వేళలు

తేదీ : 20 ఏప్రిల్ 2025,

తిథి : శుద్ధ సప్తమి (రా.07:04వ.కు),

నక్షత్రం : పూ/షాడ (ఉ.11:50వ.కు)

బ్రహ్మ ముహూర్తం : తె.04:16ల తె.05:04

రాహుకాలం : సా.04:47ల సా.06:21,

యమగండం : మ.12:07ల మ.01:40,

వర్జ్యకాలం : రా.08:11ల రా.10:04,

## ఈ రోజు నమాజ్ వేళలు

తేదీ : 20 ఏప్రిల్ 2025,

ఫజర్ : తెల్లవారుజామున గం. 04:49

సూర్యోదయం : ఉదయం గం. 06:02

జొహర్ : మధ్యాహ్నం గం. 12:19

అసర్ : సాయంత్రం గం. 03:30

మఘ్రిబ్ : సాయంత్రం గం. 06:35

ఇషా : రాత్రి గం. 07:49





జన స్వరం

విలేకరులు కావలెను

"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు

రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..

అసక్తి ఉన్న వారు సంప్రదించండి..

సాయి కల్యాణ్

ఫోన్ నెం : 7013030690

మేనేజింగ్ డైరెక్టర్, జనస్వరం మీడియా

# విజన్ కలిగిన నాయకుడు... నారా చంద్రబాబు నాయుడు

**- 75 వసంతాల విశిష్ట ప్రయాణం**

**- ప్రజల మధ్య పుట్టిన నాయకుడు**

ఒక నాయకుడి విజయాన్ని కాలమే నిర్ణయిస్తుంది. కానీ, ఒక మహానాయకుడిని మాత్రం కాలం మర్చిపోదు. ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోయే నేతలు అరుదుగా ఉంటారు. అలాంటి అరుదైన నేతలలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అగ్రస్థానంలో నిలుస్తారు. ఆయనలోని దూరదృష్టి, విజన్, పని పట్ల నిబద్ధత, పాలనలో పారదర్శకత, ప్రజల సమస్యలపై స్పందన – ఇవన్నీ కలిసిన సమగ్ర నాయకత్వం ఆయనదే. నాలుగు దశాబ్దాలకు పైగా ప్రజాసేవలో అనేక మైలురాళ్లను అధిగమించిన చంద్రబాబు 75వ వసంతంలోకి అడుగుపెడుతున్నారు. ఈ 75 వసంతాలు ఒక వ్యక్తి జీవితంలో ఎంతో కీలకమైన అపురూప క్షణాలు. ఈ వయస్సుకు వచ్చేసరికి కొంతమంది జీవితంలో పనికి విరామం ప్రకటించి కుటుంబంతో సేద తీరుతూ విహార యాత్రలతో కాలం వెల్లదీస్తారు. పుస్తకాలు చదువుతూ పత్రికల్లో వచ్చిన వార్తలను విశ్లేషిస్తూ సమయం వెల్లదీస్తారు. కానీ చంద్రబాబు నాయుడు మాత్రం నిత్య సంఘర్షకుడు. యువకుడికి మల్లే 18 గంటలు పని చేస్తూ అధికారులను పరుగులు పెట్టిస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలోకి తీసుకెళ్లేలా కృషి చేస్తుంటాడు. ముందు తరాలకు అందించాల్సిన వారసత్వ సంపద అభివృద్ధి, సంక్షేమాన్ని ముందే పసిగడతాడు. ముందు తరాలకు ఏది ఇవ్వాలో రాష్ట్రానికి ఏది కావాలో విజన్ తో ఆలోచించే అధినాయకుడు నారా చంద్రబాబు నాయుడు. ఆయన 75వ వసంతాల్లోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆయనపై ప్రత్యేక కథనం

**బాల్యం నుంచి విద్యావరకు :**

అనంతపురం జిల్లా నారవారిపల్లె అనే నిష్కలుషమైన గ్రామంలో, వ్యవసాయ కుటుంబంలో 1950 ఏప్రిల్ 20న జన్మించారు నారా చంద్రబాబు నాయుడు. ఆయన తండ్రి నారా కేశవరావు ఒక వ్యవసాయదారుడు. చిన్ననాటి నుంచే చంద్రబాబు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణతో జీవితం గడిపారు. కుటుంబపరంగా సాధారణ స్థితిలో ఉన్నా, వారి జీవితంలో ఉన్న విలువలు ఆయనను రాజకీయ నాయకుడిగా మలిచాయి. విద్యలో ఆయన చూపిన ప్రతిభ అంతా ఇంతా కాదు. తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర కళాశాలలో పట్టభద్రుల డిగ్రీ పూర్తి చేసిన అనంతరం, పొలిటికల్ సైన్స్‌లో పీజీ చదువుతూ ఆర్‌సీడీ కళాశాలలో పరిశోధన ప్రారంభించారు. అదే సమయంలో విద్యార్థి రాజకీయాల పట్ల ఆసక్తి పెరిగింది.

**రాజకీయాల్లో ప్రవేశం – యువనాయకుడిగా వెలుగులోకి :**

చంద్రబాబు కాంగ్రెస్ పార్టీ ద్వారా 1978లో రాజకీయాల్లోకి ప్రవేశించారు. అప్పటికి ఆయన వయసు కేవలం 28 సంవత్సరాలు మాత్రమే. ఆయన శక్తి, స్వచ్ఛత, మేధస్సు – ఇవన్నీ ఆ పార్టీ శ్రేణుల దృష్టిని ఆకర్షించాయి. ముఖ్యంగా ఆయన సంకల్పశక్తి, కార్యాచరణ తీరుతో ఆయనపై అగ్రనేతల విశ్వాసం ఏర్పడింది. అయితే 1982లో రాజకీయ చరిత్రను మార్చిన పరిణామం చోటు చేసుకుంది. అన్న ఎన్టీ రామారావు 'తెలుగుదేశం పార్టీ'ని స్థాపించిన తరువాత, చంద్రబాబు నూతన ఉద్యమానికి శ్రద్ధను చూపించారు. తన వైవాహిక జీవితంలోనూ మార్పు చోటుచేసుకుంది. ఎన్టీఆర్ కుమార్తె భువనేశ్వరిని వివాహం చేసుకున్నారు. దీని ద్వారా ఆయన కుటుంబ సంబంధాల పరంగా ఎన్టీఆర్‌కు దగ్గరవ్వడం మాత్రమే కాకుండా, పార్టీ కార్యకలాపాల్లోనూ కీలక స్థానాన్ని ఆక్రమించారు.




**తెలుగుదేశం పార్టీకి వ్యూహకర్తగా చంద్రబాబు :**

తక్కువ కాలంలోనే చంద్రబాబు పార్టీ వ్యవహారాల్లో కీలకస్థానాన్ని సంపాదించుకున్నారు. రాజకీయ వ్యూహకర్తగా, సంస్కరణవాదిగా, తన చురుకుదనంతో ఎన్టీఆర్‌కే మద్దతుగా నిలిచారు. పార్టీని గెలుపుదిశగా నడిపించడంలో ఆయన పాత్ర కీలకమైంది.

**1995లో సీఎంగా తొలి బాధ్యతలు.. సంస్కరణల యుగారంభం :**

1995లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఇది రాష్ట్ర అభివృద్ధి దిశగా మలుపు మార్చిన చారిత్రక ఘట్టం. పాలనలో పారదర్శకత, తక్షణ చర్యలు, కార్యాచరణ ప్రణాళికలు ఆయన పాలనను ప్రత్యేకతగా నిలిపాయి. హైదరాబాద్‌ను హైటెక్ సిటీగా మార్చిన ఘనత ఆయనదే. మైక్రోఇరిగేషన్ విధానం, జలయజ్ఞం, విద్యుత్ రంగ సంస్కరణలు, గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు ఆయన పరిపాలనలో కీలకంగా నిలిచాయి.

విజన్ 2020తో ఐటీ విప్లవానికి శంకుస్థాపన :

"విజన్ 2020" పేరుతో ప్రపంచ స్థాయి అభివృద్ధి లక్ష్యంగా తీసుకున్న చంద్రబాబు, భారతదేశంలోనే మొదటిసారిగా ఓ ముఖ్యమంత్రిగా కంప్యూటర్ వాడకం ప్రారంభించి, పాలనలో ఐటీని ప్రవేశపెట్టిన ఘనతను సంపాదించారు. హైటెక్ సిటీ, సైబరాబాద్, ఇన్ఫోసిస్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ సంస్థలను హైదరాబాద్‌కు ఆహ్వానించిన ఘనత ఆయనదే.

**ఐటీ నగరంగా హైదరాబాద్.. భవిష్యత్తు ఆర్థిక మోడల్ :**

తెలంగాణ ఏర్పాటుకు ముందు చంద్రబాబు పాలనలో హైదరాబాద్ ఐటీ రాజధానిగా తీర్చిదిద్దారు. నేడు మల్టీనేషనల్ కంపెనీలు రాక, యువతకు ఉద్యోగావకాశాలు రావడం All of it started with his vision

**ప్రపంచ దృష్టిని ఆకర్షించిన నాయకుడు :**

విదేశీ పెట్టుబడుల ఆహ్వానంలో చంద్రబాబు ముందుండారు. డవోస్ సమ్మేళనాలకు తరచుగా హాజరై, ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను తేవడంలో విశేష పాత్ర పోషించారు. అప్పట్లో TIME, Asiaweek వంటి అంతర్జాతీయ మ్యాగజీన్లు ఆయనను భారతదేశ భవిష్యత్ నేతగా అభివర్ణించాయి.

**2004 తర్వాత విపక్ష నాయకుడిగా నిరంతర పోరాటం :**

2004లో అధికారాన్ని కోల్పోయినప్పటికీ, ప్రజల మధ్య చైతన్యం కోసం ఆయన నిరంతరం ఉద్యమించారు. ప్రజాప్రయోజనాల కోసం అసెంబ్లీలో, బహిరంగ సభలలో తీవ్రంగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అధికారంలో లేని సమయంలో కూడా పార్టీలో సంస్కరణలు తీసుకువచ్చారు, యువతలో నాయకత్వ శక్తిని పెంపొందించేందుకు కృషి చేశారు.

**2014 – విభజన అనంతరం రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యత :**

2014లో రాష్ట్ర విభజన అనంతరం చంద్రబాబు నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆ సమయంలో రాష్ట్రం వనరుల్లేక, పెను ఆర్థిక లోటుతో ఎదుర్కొన్న సంక్షోభాన్ని అధిగమించేందుకు వ్యూహాత్మక చర్యలు చేపట్టారు.

**అమరావతి రాజధాని – ప్రపంచ స్థాయి కల :**

నూతన రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సింగపూర్ ప్లాన్ ఆధారంగా అమరావతిని ప్రణాళికాబద్ధంగా రూపొందించి, ప్రపంచానికి ఆదర్శంగా నిలిపే దిశగా అడుగులు వేశారు. విస్తృతంగా రైతుల భూదానం ద్వారా ల్యాండ్ పూలింగ్ మోడల్‌ని విజయవంతంగా అమలు చేశారు.

**పోలవరం, మిషన్ భగీరథ, రైతు సంక్షేమం :**

పోలవరం ప్రాజెక్ట్‌ను జాతీయ ప్రాజెక్టుగా గుర్తింపించించి, నిధుల పరంగా కేంద్రానికి ఒత్తిడి తెచ్చి, పనులను వేగవంతం చేశారు. రైతులకు వర్తించే రుణమాఫీ, వ్యవసాయ మిషనరీ అందుబాటు, మార్కెట్ లింకేజ్ వంటి అనేక పథకాలు తీసుకువచ్చారు.

## ఎడిటోరియల్

**ఇన్నోవేషన్ అండ్ స్టార్టప్ యజ్ఞం :**

యువతలో కొత్త ఆలోచనలకు వేదికగా ఇన్నోవేషన్ హబ్, స్టార్టప్ వాలీ, ఫిన్టెక్ వ్యాలీ (విజయవాడ) వంటి కార్యక్రమాలతో భవిష్యత్తు ఆర్థిక శక్తిగా యువతను మారుస్తే ఎలా ఉంటుందో చూపించారు.

**సచివాలయ వ్యవస్థ, యువనేస్తం, నారా నెట్ :**

గ్రామ సచివాలయాల ద్వారా గ్రామ స్థాయిలోనే సేవలందించే విధానానికి బీజం వేశారు. యువత ఉపాధి కోసం యువనేస్తం, స్టార్ట్–అప్ హబ్ లాంటి కార్యక్రమాలు ప్రారంభించారు. నారా నెట్ ద్వారా గ్రామగ్రామాన ఇంటర్నెట్ కనెక్టివిటీ కల్పించేందుకు ప్రణాళిక రూపొందించారు.

**డిజిటల్ నవ్యాంధ్రప్రదేశ్ :**

E-Governance, Mee seva, Real Time Governance, CBN app లాంటి టెక్నాలజీ ఆధారిత పాలనా నమూనాలు ఆయన విజన్ కి నిదర్శనాలు. భవిష్యత్తు ప్రభుత్వం ఎలా ఉండాలో ముందే చేసి చూపిస్తున్నారు.

**విపక్షంలోనూ ప్రజాస్వర స్వరం :**

2019లో ఎన్నికల్లో ఓడిపోయిన అనంతరం విపక్ష నాయకుడిగా ప్రజల సమస్యలపై తీవ్ర పోరాటం చేశారు. అసెంబ్లీలో అసమ్మతి స్వరం వినిపించారు. మహిళల భద్రత, రైతుల సమస్యలు, బీసీ సంక్షేమం, ఉద్యోగ అవకాశాలపై ఉద్యమాలు నడిపించారు. అక్రమ అరెస్టులను, దాడులను ధీటుగా ఎదుర్కొన్నారు.

ప్రజల నేతగా విశ్వాసంతో 75వ వసంతంలోకి :

నేటి రోజున 2025 ఏప్రిల్ 20న – నారా చంద్రబాబు నాయుడు 75వ వసంతంలోకి అడుగుపెడుతున్నారు. ఈ 75 ఏళ్ల ప్రయాణంలో ఆయన ప్రజల విశ్వాసాన్ని, అభిమానం, స్ఫూర్తిని సంపాదించుకున్నారు. రాష్ట్ర అభివృద్ధికి నూతన దిశలతో, ప్రణాళికాబద్ధతతో ముందుకు నడిపిన ఆయనది ఒక అరుదైన ప్రయాణం.

**సారాంశంగా :**

నారా చంద్రబాబు నాయుడు కేవలం ఓ రాజకీయ నాయకుడే కాదు – ఓ విజన్ వంతుడైన మార్గదర్శి, వ్యవస్థలో శుద్ధికి కృషిచేసిన సంస్కర్త, ప్రజల కోసం కలలు కనేవాడు, ఆ కలల్ని సాకారం చేయాలనే సంకల్పంతో నడిచిన నాయకుడు. ఆయన జీవితం ప్రతి యువతకు, ప్రతి పాలకునికి మార్గదర్శనం కావాలి. ఈ 75వ వసంతంలో, రాష్ట్రం మరలా అభివృద్ధి బాట పట్టే రోజులు ముందున్నాయనే ఆశను ప్రజలంతా వ్యక్తం చేస్తున్నారు. నాయకుడిగా మాత్రమే కాకుండా విశ్వాసంగా నిలిచిన నాయకుడికి **"జనస్వరం"** దినపత్రిక ద్వారా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

**జమ్ము సాయి కల్యాణ్,**
**పొలిటికల్ అనలిస్టు,**
**మేనేజింగ్ డైరెక్టర్,**
**జనస్వరం మీడియా.**



## టీడీపీ ఆధ్వర్యంలో సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి



**విజయవాడ, ఏప్రిల్ 19 (జనస్వరం) :** జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమాన్ని రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి సింహాద్రి కనకాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు లచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిన్న వయసులోనే స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం గడిపిన స్వాతంత్ర సమయోధుడు లచ్చన్న, సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత "సర్దార్" అనే బిరుదుతో ప్రసిద్ధి చెందారని చెప్పారు. 29 ఏళ్ల వయసులో 2,400 కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేసి జమీందారీ, ఇనాం వ్యవస్థల రద్దుకు పోరాడిన దినాలను గుర్తు చేశారు. అంటరానితనంపై కత్తి ఝులిపించిన లచ్చన్న, హరిజనుల దేవాలయ ప్రవేశానికి, విద్యా అభివృద్ధికి విశేష కృషి చేసిన వారని తెలిపారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా, అలాగే మంత్రిగా పనిచేశారు. టంగుటూరి ప్రకాశం పంతులు, బెజవాడ గోపాల్ రెడ్డి మంత్రివర్గాల్లో వ్యవసాయ, కార్మిక శాఖలకు మంత్రిగా సేవలందించిన విషయాన్ని గుర్తు చేశారు. 1976లో శ్రీకాకుళం నుంచి ఏకకాలంలో ఎంపీ, ఎమ్మెల్యేగా గెలిచిన లచ్చన్న, తన రాజకీయ గురువు ఎన్జీ రంగా ఓటమిని చూస్తూ ఎంపీ పదవికి రాజీనామా చేసి రంగాని గెలిపించిన సంఘటనను ఉదహరించారు. 1975లో ఎమర్జెన్సీ వ్యతిరేకంగా చేసిన ఉద్యమం కారణంగా అరెస్టు అయిన విషయం, ఆంధ్రా యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నదాన్ని పేర్కొన్నారు. బీసీల ఐక్యత కోసం గౌడ, ఈడిగా, శెట్టిబలిజ, శ్రీశైన, యాతా కులాలను కలిపి ఒకే గౌడ కులంగా గుర్తింపు దొరికేలా జీవో తీసుకురావడం ద్వారా రాష్ట్ర బీసీల ఐక్యతకు బాటలు వేసిన నాయకుడని వివరించారు. లచ్చన్న ఆశయాలకు అనుగుణంగా టీడీపీ బీసీలకు ప్రాధాన్యత ఇస్తోందని, ఆయన కుమారుడు గౌతు శివాజీ, మనవరాలు శిరీషలకు పార్టీ నందు పదవులు కల్పించిందని తెలిపారు. ఈ సందర్భంగా నేతలు, కార్యకర్తలు లచ్చన్న ఆదర్శాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరాం ప్రసాద్ గౌడ్, ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మరక శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు గొల్లపూడి నాగేశ్వరరావు, బీసీ గౌడ్ సాధికారిక కన్వీనర్ పామర్తి కిషోర్ బాబు, దేవరపల్లి ఆంజనేయులు, కోడూరు ఆంజనేయ వాసు, వాకా వెంకటేశ్వరరావు గౌడ్, యార్లగడ్డ రమేష్, మొహమ్మద్ హాఫిజ్ రెహమాన్, వల్లూరు సాంబశివరావు, జాస్తి సురేష్, గుమ్మడి వెంకటేశ్వర తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులలో జోరుగా డీజిల్ దొంగతనాలు



**పులివెందుల, ఏప్రిల్ 19 (జనస్వరం) :** పట్టణంలోని కదిరి రోడ్డులో ఈనెల 16వ తేదీ తెల్లవారు జామున 4:30 గంటల ప్రాంతంలో ఓ దొంగ నాలుగైదు పెద్ద క్యాన్ల ద్వారా లారీ నుంచి డీజిల్ దొంగతనం చేశారు. సుమారు 1000 లీటర్ల వరకు అపహరించినట్లు డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. దొంగతనం దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఈ వీడియో వైరల్ అవుతోంది.

# క్రీడాకారుల ప్రయోజనాలపై సీఎం దృష్టి

**- ఏపీలో స్పోర్ట్స్ రిజర్వేషన్ 3శాతం అమలుకు మార్గదర్శకాలు**

**- జీఓ జారీతో క్రీడాకారులకు మరిన్ని అవకాశాలు**

**- 29 క్రీడల నుంచి 65 క్రీడలకు రిజర్వేషన్ వర్తింపు**

**- సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**- శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు**



**విజయవాడ, ఏప్రిల్ 19 (జనస్వరం) :** క్రీడాకారుల ప్రయోజనాలపై ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, స్పోర్ట్స్ రిజర్వేషన్‌ను 2శాతం నుంచి 3శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయడమే దీనికి నిదర్శనమని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు శనివారం పేర్కొన్నారు. స్పోర్ట్స్ పాలసీలో పొందుపరిచిన స్పోర్ట్స్ రిజర్వేషన్ 3శాతం అమలుకు జీఓ జారీ చేసి మరోసారి క్రీడల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధిని సీఎం నిరూపించుకున్నారని వివరించారు. ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలతో క్రీడాకారులకు గతం కంటే మెరుగైన అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. స్పోర్ట్స్ కోటా 3శాతం అమలుతో ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పోలీస్, ఎక్సైజ్, అటవీశాఖలతోసహా యూనిఫామ్ సర్వీసులన్నిటిలోనూ పోటీ పరీక్షలు అవసరం లేకుండానే క్రీడాకారులకు నేరుగా నియామక అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. గతంలో 29 క్రీడలకు మాత్రమే స్పోర్ట్స్ రిజర్వేషన్ వర్తించేదని, 3శాతం అమలుతో 65 క్రీడలకు రిజర్వేషన్ వర్తిస్తుందని తెలిపారు. ముఖ్యంగా గతంలో నోటిఫికేషన్ విడుదల చేసిన 10 సంవత్సరాల్లోపు మాత్రమే క్రీడాకారులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ కాలపరిమితి ఉండేదని, ప్రస్తుతం విడుదలైన మార్గదర్శకాలతో స్పోర్ట్స్ రిజర్వేషన్‌కు కాలపరిమితి లేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా 3శాతం స్పోర్ట్స్ రిజర్వేషన్‌ను అమలు చేయడం వల్ల క్రీడాకారులకు ప్రభుత్వ కొలువుల్లో మెరుగైన అవకాశాలు లభించే అవకాశాలు పెరిగాయని వివరించారు. ఒలింపిక్స్, పారా ఒలింపిక్స్ పోటీల్లో గోల్డ్, సిల్వర్ మెడల్స్ వచ్చిన వారికి గ్రూపు–1 పోస్టులు, బ్రాంజ్ మెడల్ వచ్చిన వారికి గ్రూపు–2 పోస్టులు వస్తాయన్నారు. ఏషియన్ పారా గేమ్స్‌లో గోల్డ్, సిల్వర్ మెడల్స్ వచ్చిన వారికి గ్రూపు–2 పోస్టులు, బ్రాంజ్ మెడల్ వచ్చిన వారితోపాటు పోటీల్లో పాల్గొన్నవారికి గ్రూపు–3 పోస్టులు లభిస్తాయని తెలిపారు. అలాగే వరల్డ్‌కప్, వరల్డ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో నాలుగేళ్ల కంటే తక్కువగా జరిగిన వాటిలో పాల్గొనే వారికి గ్రూపు–3 పోస్టులు సైతం వస్తాయని పేర్కొన్నారు. నాలుగేళ్లకు ఒకసారి జరిగే ఏషియన్ ఛాంపియన్‌షిప్‌లో గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించిన వారికి గ్రూపు–3 పోస్టులు వస్తాయని తెలియజేశారు. రెండేళ్లకు ఒకసారి జరిగే నేషనల్ గేమ్స్‌లో గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించినవారికి గ్రూపు–3 పోస్టులు వస్తాయని స్పష్టం చేశారు. క్రీడాకారుల భవిష్యత్తే ధ్యేయంగా స్పోర్ట్స్ పాలసీని రూపొందించడంతోపాటు స్పోర్ట్స్ రిజర్వేషన్‌ను 3 శాతానికి పెంచుతూ సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయం పట్ల క్రీడాకారులందరూ సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని, క్రీడాకారుల తరపున, శాప్ తరపున సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని శాప్ ఛైర్మన్ రవినాయడు వివరించారు.

## యువతను మత్తు పదార్థాల బానిసలుగా మార్చిన వారికి కఠిన చర్యలు తీసుకోవాలి

**జనసేన సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు**




**తోటపల్లి గూడూరు, ఏప్రిల్ 19 (జనస్వరం) :** గంజాయి లాంటి మత్తు పదార్థాల కారణంగా యువత చెడు వ్యసనాలకు బానిసలవుతుండటంతో, మారణాయుధాలతో తిరిగే వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ జనసేన సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తోటపల్లి గూడూరు పోలీస్ స్టేషన్ కు వినతి పత్రం సమర్పించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి వనాలను ప్రోత్సహించి యువతను ఆ మత్తుకు అలవాటు చేసేలా పాలన కొనసాగిందని ఆరోపించారు. దీని ప్రభావంగా నేడు సమాజంలో కొంతమంది యువత విద్రోహ శక్తులుగా మారిపోతున్నారన్న ఆందోళనను వ్యక్తం చేశారు. ప్రజలు భయభ్రాంతులకు లోను కాకుండా గ్రామాలలో స్వేచ్ఛగా సంచరించగలగే పరిస్థితిని కల్పించేందుకు, గంజాయి, మద్యం లాంటి మత్తు పదార్థాల బానిసలుగా మారిన యువతపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన నాయకులు కలిసి పోలీసులకు వినతిపత్రం అందజేశారు. మారణాయుధాలతో తిరుగుతున్నారా? మద్యం సేవించి బహిరంగ ప్రదేశాల్లో తిరుగుతున్నారా? వంటి అంశాలపై దృష్టి సారించి, బండి కాగితాలు, లైసెన్సులు, సి–బుక్స్ వంటి వివరాలను పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని కూటమి తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు, తోటపల్లి గూడూరు మండల అధ్యక్షుడు అంకెం సందీప్, రాయపు పవన్, నాసిన గణేష్, రాకేష్, అన్నం నవీన్, నాసిన హరీష్, శివయ్య, మహమ్మద్, తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు బీసీ సెల్ అధ్యక్షుడు జితేంద్ర, మన్యం మధుసూదన్, బాబు, రమేష్, వెంకటేష్, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నియంత్రిద్దాం



**పులివెందుల, ఏప్రిల్ 19 (జనస్వరం) :** పర్యావరణ పరిరక్షణ కోసం ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నియంత్రిద్దామని మున్సిపల్ కమిషనర్ రాముడు పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలో నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వ్యర్థాల నియంత్రణపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్.. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో ప్రజలు కూడా భాగస్వాములవ్వాలని కోరారు. అలాగే ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేయడం నేరమన్నారు. చెత్తను చెత్త బండికి ఇవ్వాలన్నది మనందరి బాధ్యత అన్నారు. పరిశుభ్రత ఎక్కడ ఉంటే ఆరోగ్యం కూడా అక్కడే ఉంటుందని రాముడు స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం మనందరం కలసి శ్రమిద్దామని పేర్కొన్నారు.

# జాతరగా మెగా రక్తదాన శిబిరం

- ఉప్పొంగిన అభిమానం.. తరలివచ్చిన అభిమానగణం
- ఒకేరోజు 1260 యూనిట్ల బ్లడ్ సేకరణతో రికార్డు
- జిల్లా చరిత్రలో ఇదో మైలురాయి
- భారీగా తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేసిన నేతలు, యువత
- పేదల పెన్నిధికి అసలైన జన్మదిన శుభాకాంక్షలు
- వీపీఆర్ అభిమానులు, నాయకులతో కిక్కిరిసిన వీపీఆర్ కన్వెన్షన్





**నెల్లూరు, ఏప్రిల్ 19 (జనస్వరం) :** నెల్లూరు ముద్దుబిడ్డ, పేద ప్రజల ఆరాధ్య దైవం, సేవామూర్తి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదినోత్సవం జిల్లా వ్యాప్తంగా ఒక పండుగ వాతావరణంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన మెగా రక్తదానం దిగ్విజయంగా సాగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యువత విపిఆర్ కోసం రక్తదానం చేసేందుకు పోటీ పడ్డారు. ముఖ్యంగా కోవూరు నియోజకవర్గం నుంచి భారీస్థాయిలో నాయకులు, కార్యకర్తలు, యువకులు ఈ రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాలుపంచుకున్నారు. అభిమాన నాయకుడి పుట్టిన రోజు చిరకాలం గుర్తుండిపోయేలా చేశారు. ఒకే రోజు 1260 యూనిట్ల రక్తం సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో ప్రముఖ రెడ్‌క్రాస్ సొసైటీ, ప్రభుత్వ సర్వజనాసుపత్రి, నోవా బ్లడ్ బ్యాంక్, నారాయణ హాస్పిటల్స్ ఈ మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఎంపీ వేమిరెడ్డిపై ఉన్న అభిమానంతో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన యువత.. మెగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. దాదాపు ఒకరోజే 1260 యూనిట్ల రక్తం సేకరించారు. జిల్లాలో ఇదో రికార్డు. గత రికార్డులను బద్దలు చేస్తూ ఒక జాతరను తలపిస్తూ ఈ మెగా రక్తదానం శిబిరం నిర్వహించారు.

**రక్తదానానికి క్యూ కట్టిన నేతలు.. :**

ఎంపీ వేమిరెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా యువతే కాదు.. నేతలు కూడా రక్తదానం చేసేందుకు క్యూ కట్టారు. టీడీపీ ముఖ్య నాయకులు దువ్వూరు కల్యాణ్‌రెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీరెడ్డి, ఇంతా మల్లారెడ్డి, వీరేంద్ర నాయుడు, గుడి హరిరెడ్డి, జొన్నవాడ ఆలయ మాజీ ఛైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడుతో పాటు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు. రెడ్‌క్రాస్ ఛైర్మన్ వాకాటి విజయ్‌కుమార్ రెడ్డి స్వయంగా రక్తదాన శిబిరంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసినవారికి ధ్రువీకరణ పత్రాలు అందించారు.

**పక్కా ఏర్పాట్లు..**

సాధారణంగా ఎండాకాలంలో బ్లడ్ క్యాంపులు నిర్వహించడం తక్కువ. అలాంటి నేపథ్యంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా నిర్వహించిన బ్లడ్ క్యాంపుకు భారీగా యువత నేతలు తరలివచ్చారు. అందుకు తగ్గట్టుగా విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్ని సదుపాయాలు సమకూర్చారు. ఫైర్ ఇంజన్ మెడికల్ క్యాంపు, డాక్టర్లు సిబ్బందిని అందుబాటులో ఉంచారు. ఎక్కడ ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకుని పక్కా ప్రణాళికతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**వెల్లువెత్తిన ప్రజా చైతన్యం**

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రజా చైతన్యం వెల్లువెత్తింది. ఆయన జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారన్న సమాచారం తెలియడంతో అనేక ప్రాంతాల నుంచి స్వచ్ఛందంగా తరలివచ్చారు. వేలాదిమంది కన్వెన్షన్ సెంటర్‌కు తరలిరావడంతో జాతరను తలపించింది. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. వేమిరెడ్డి లాంటి వ్యక్తి జిల్లాలో ఉండటం అదృష్టమని, అలాంటి వ్యక్తి పుట్టిన రోజు సందర్భంగా రక్తదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఆయన మరిన్ని పుట్టిన రోజులు చేసుకోవాలని, ఆయన సేవలు మరింత కాలం కొనసాగాలని వారు ఆకాంక్షించారు. ఇంత భారీ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడానికి పూర్తి సహాయ సహకారాలను అందించిన ప్రతి ఒక్కరికీ విపిఆర్ అభిమానులు, నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వేమిరెడ్డిపై తమ అభిమానాన్ని చాటుకున్నందుకు హర్షం వ్యక్తం చేశారు.

## రాజకీయ ఉనికి కోసమే వైసీపీ శవ రాజకీయ, పోరాటాలు, రాస్తారోకోలు

- పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజారోగ్యం
- పెనుకొండ మునిసిపాలిటీ రూపురేఖలు మార్చేస్తాం
- త్వరలో మున్సిపాలిటీలో రూ103 కోట్లతో ఇంటింటికి మంచినీటి సౌకర్యం
- ఎన్నికల ప్రచారంలో మాటిచ్చాం ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం మంత్రి సవితమ్మ



**పెనుకొండ, ఏప్రిల్ 19 (జనస్వరం) :** రాజకీయ ఉనికి కోసమే వైసీపీ పోరాటాలు రాస్తారోకోలు చేస్తోందని మంత్రి సవితమ్మ అన్నారు. స్థానిక మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన మంత్రి సవితమ్మ. మున్సిపాలిటీలోని ఉప్పరవాడలో 15 లక్షలు, బీటీఆర్ కాలనీలో రూ.15 లక్షల నిధులతో డ్రైనేజ్ కొరకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఎన్నికల హామీలలో భాగంగా ఒక్కొక్కటి నెరవేరుస్తున్నామని తెలిపారు. ఇప్పటికే రైల్వే స్టేషన్‌కి వెళ్లే రోడ్డుకు రూ.50 లక్షల నిధులతో రోడ్డు పూర్తి చేసామని, అదేవిధంగా వై జంక్షన్ వద్ద సెంట్రల్ లైటింగ్ పనులు కూడా పూర్తి చేశామని, కోనాపురం గ్రామానికి కోటి రూపాయలతో బీటీ రోడ్డు అదేవిధంగా 50 లక్షల రూపాయలతో డ్రైనేజీ పనులు త్వరలో జరుగుతాయన్నారు. త్వరలో అన్న క్యాంటీన్ ను రూ. 62 లక్షలతో భవనం నిర్మిస్తామన్నారు. మున్సిపాలిటీలో రూ.2 కోట్ల 10 లక్షల రూపాయలతో నారాయణమ్మ కాలనీ డ్రైనేజీ, బీటిఆర్ కాలనీ డ్రైనేజీ, దర్గాపేట డ్రైనేజీలకు ప్రతిపాదనలు పంపామని, త్వరలో ప్రతిపాదనలు రాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని తెలిపారు. గత 5 సంవత్సరాల్లో చేయని అభి వృద్ధి మేము 10 నెలలలోనే చేసి చూపిస్తున్నామని, గత వైసీపీ ప్రభుత్వంలో మున్సిపాలిటీ అభివృద్ధి గాలికి వదిలేసారని తెలిపారు. ప్రజలందరూ పరిశుభ్రతను పాటించాలన్నారు. త్వరలో మున్సిపాలిటీలో ఇంటింటికి డస్ట్‌బిన్‌లు కూడా పంపిణీ చేస్తామన్నారు. త్వరలో అర్హులైన నిరుపేదలందరికి హౌసింగ్ ఇస్తామన్నారు. రాష్ట్రంలో రాజకీయ ఉనికి కోసమే వైసీపీ రాస్తా రోకోలు ధర్నాలు చేస్తున్నారని ప్రజల సమస్యలు కోసం కాదన్నారు. గత ప్రభుత్వంలో 5 సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి, కూటమి ప్రభుత్వంలో 10 నెలల్లో జరిగిన అభివృద్ధి చర్చకోసం సిద్ధమని మంత్రి సవితమ్మ అన్నారు. ఈ కార్య క్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేలకొరిగిన అరటి, బొప్పాయి పంటలు



**పులివెందుల, ఏప్రిల్ 19 (జనస్వరం) :** నియోజకవర్గంలోని లింగాల మండలంలో శుక్రవారం సాయంత్రం గాలివాన బీభత్సానికి కర్ణపాపాయపల్లె, వెలిదండ్ల, బోనాల కామసముద్రం, అంకేవానిపల్లె గ్రామాల్లో అరటి, బొప్పాయి పంటలు నేలకొరిగాయి. దీంతో ఆయా గ్రామాల రైతులు లక్షలాది రూపాయలు నష్టపోయారు. గాలి వానకు నేలకూలిన అరటి, బొప్పాయి పంటలను చూసి రైతులు ఆవేదన చెందుతున్నారు. నేలకొరిగిన అరటి గెలలను చూసి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## చంద్రబాబు గుండెల్లో నా స్థానం సుస్థిరం

- పరిపాలనా దక్షుడి గుండెల్లో స్థానం కన్నా విలువైన పదవి ఏమైనా ఉంటుందా?
- తెలుగు శక్తి ఆధ్వర్యంలో ఘనంగా సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు
- ఎన్టీఆర్ ఆశయాలకు తగిన విధంగా పాలించే దక్షత చంద్రబాబుకే సాధ్యం
- ఎన్టీఆర్ జయంతిని ప్రభుత్వమే అధికారకంగా నిర్వహించాలి
- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ భావోద్వేగం



**విశాఖపట్నం, ఏప్రిల్ 19 (జనస్వరం) :** తెలుగు శక్తి ఆధ్వర్యంలో ముందస్తుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ నేతృత్వంలో హెటల్ దసపల్లా వేదికగా శనివారం నిర్వహించారు. చంద్రబాబుకు 75 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో భారీ కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా బి.వి.రామ్ మాట్లాడుతూ.. మంచి పరిపాలన దక్షతను కలిగి ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పూర్తి ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పరిపాలనను అందించగల సమర్థత నారా చంద్రబాబు నాయుడు కు మాత్రమే ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే ఎన్టీఆర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలనే ఆకాంక్ష కేవలం తనది మాత్రమే కాదని.. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది తెలుగు వారందరి మనోవాంఛ అని బి.వి.రామ్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా తాను ఏనాడూ పదవుల కోసం ఆశించలేదని.. ఏ పదవి లేకపోయినప్పటికీ గత వైసిపి ప్రజా కంటక పాలనను వ్యతిరేకిస్తూ ప్రజల తరపున పోరాటం చేశానని తెలిపారు. చంద్రబాబు గుండెల్లో తనకు కల్పించిన స్థానం కన్నా మరి ఏ పదవీ ముఖ్యం కాదన్నారు. ఒక పరిపాలనా దక్షుడి గుండెల్లో స్థానం కన్నా విలువైన పదవి ఏమైనా ఉంటుందా? అని రామ్ ప్రశ్నించారు. అందుకే చంద్రబాబుపై పూర్తిస్థాయి అభిమానంతో ముందస్తుగానే జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నానని తెలిపారు. గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర మాట్లాడుతూ.. బి.వి.రామ్ తనకు గడచిన పది సంవత్సరాలుగా తెలుసునన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిస్వార్ధంగా పోరాటం చేస్తారని తెలిపారు. ముఖ్యంగా గత వైసీపీ పాలనను బి.వి.రామ్ తనదైన శైలిలో ఎండగట్టారన్నారు. జీవీఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని ఒకరోజు ముందుగానే బి.వి.రామ్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఏది ఏమైనా ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ కూడా తనదైన ముద్ర బి.వి.రామ్ వేస్తారని పేర్కొన్నారు. చంద్రబాబు జన్మదిన వేడుకలు కార్యక్రమంలో వేగి రాధాకృష్ణ, బి.దన్వి, దువ్వాడ లక్ష్మీ భార్గవి, జి.వీరభద్రరావు, యు.కుర్మారావు, పులి వెంకటరెడ్డి, ఆర్.వి.వి.సత్యనారాయణ, పీ.వీ.వసంతరావు, గొంప ధర్మారావు అధిక సంఖ్యలో యువత, మహిళలు పాల్గొన్నారు.

## వడదెబ్బకు ఉపాధి కూలీ మృతి



**పులివెందుల, ఏప్రిల్ 19 (జనస్వరం) :** వడదెబ్బకు ఉపాధి కూలీ మృతి చెందిన సంఘటన కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం గురజాల గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. కూలీలతో కలిసి శనివారం ఉపాధి పనులకు వెళ్లిన ఓబుల్ రెడ్డి కొద్దిసేపు పనిచేశాడు. ఆ తర్వాత ఎండ వేడిమికి తట్టుకోలేక సొమ్మసిల్లి పడిపోయాడు. తోటి కూలీలు పరీక్షించగా అప్పటికే మృతిచెందాడు. ఈ సంఘటనపై విచారిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## విన్నర్స్ పాఠశాల విద్యార్థులకు బేస్‌బాల్ నేషనల్ మీట్‌లో అవకాశం




**నిర్మల్, ఏప్రిల్ 19 (జనస్వరం) :** ఢిల్లీలో ఏప్రిల్ 21 నుంచి 27 వరకు జరగనున్న బేస్‌బాల్ నేషనల్ మీట్ కోసం విన్నర్స్ ఒలింపియాడ్ పాఠశాల నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థి మనోజ్ఞ తో పాటు తొమ్మిదవ తరగతి విద్యార్థులు నిహిత్ మన్విత శ్రీ హర్షిని రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభతో మెరిసి జాతీయ స్థాయికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల విజయాన్ని పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులను ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ దాసరి రాజుతో పాటు ఛైర్మెన్ కొమ్మ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు కరెండే దినేష్ వ్యాయామ ఉపాధ్యాయులు సహదేవ్ మాట్లాడుతూ విద్యార్థుల కృషి, శిక్షణ, ఆసక్తి ఫలితంగా ఈ స్థాయికి ఎదిగారని పాఠశాల విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ, ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని వారు తెలిపారు. ఈ విజయంతో ఇతర విద్యార్థుల్లోనూ క్రీడలపై ఆసక్తి పెరుగుతుందన్నారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఎంపీడీఓ సుధాకర్ రెడ్డి



**భైంసా, ఏప్రిల్ 19 (జనస్వరం) :** ఉపాధి హామీ పనులను ఎంపీడీవో సుధాకర్ రెడ్డి శనివారం పరిశీలించారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా కూలీలు చేసిన పనులకు సంబంధించిన కొలతలను పరిశీలించారు. అనంతరం ఎంపీడీఓ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎండాకాలం ఉపాధి హామీ కూలీలు ఉదయం తొందరగా రావాలని, ఎండలు ముదురుతున్న కొద్ది పనుల వద్ద జాగ్రత్తలు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. పని ప్రదేశంలో నీటి సౌకర్యం ఓఆర్ఎస్ ప్యాకిట్లు ఏర్పాటు చేశామన్నారు. ఉపాధి కూలీలకు వేతనాలు సకాలంలో అందజేస్తున్నామని, అర్హత ఉన్న వారందరూ ఉపాధి పనుల్లో పాల్గొనాలని వారు సూచించారు. ఉపాధి హామీ కూలీలను పనుల ఎండ వేడిమికి గురికాకుండా ఉదయం పూటే పనులకు వచ్చి సకాలంలో పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. పనులు లేని కూలీలకు ఉపాధి హామీ పనులు ఎంతగానో తోడ్పడుతాయన్నారు. ఉపాధి హామీ కూలీలు చేపట్టిన పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి భోజన్న, ఫీల్డ్ అసిస్టెంట్ దత్తు ఉన్నారు.

## పాఠశాలల మరమ్మత్తులు చేసుకునేందుకు నివేదిక ఇవ్వండి

**పాఠశాలలను పరిశీలించిన అధికారులు**





**బొంరాస్‌పేట, ఏప్రిల్ 19 (జనస్వరం) :** మండల పరిధిలోని నాందార్ పూర్, బాపల్లితండా, జానకంపల్లి, దుప్చర్ల, రాము నాయక్ తాండలోని ప్రభుత్వ పాఠశాలలను వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల విద్యాధికారి హరిలాల్, పిఆర్ ఏఈ సురేందర్ రెడ్డితో కలిసి శనివారం తనిఖీ చేశారు. రానున్న వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని వేసవి కాలంలో పాఠశాలలోని తరగతి గదులు, ప్రహరీ గోడల మరమ్మత్తులు చేసేందుకు గాను నివేదికను తయారు చేసి జిల్లా కలెక్టర్‌కు పంపిస్తామని ఎంఈఓ, పిఆర్ఏఈ తెలిపారు. వారి వెంట సిఆర్పి సోమ్లా నాయక్ తదితరులు ఉన్నారు.

## పగలే వెన్నెల జగమే ఊయల..

- పట్టపగలు వెలుగుతున్న లైట్లు
- చోద్యం చూస్తున్న నేషనల్ హైవే అధికారులు



**బొంరాస్‌పేట, ఏప్రిల్ 19 (జనస్వరం) :** పూజాఫలం సినిమాలో అక్కినేని నాగేశ్వరరావు సావిత్రి, జమున పాడిన పగలే వెన్నెల జగమే ఊయల అనే పాట గుర్తుకొచ్చేలా బొంరాస్ పేట మండలం తుంకిమేట్ల గ్రామంలోని హైదరాబాద్ బీజాపూర్ 163వ జాతీయ రహదారిపై పట్టపగలే ఆకాశ దీపాలు వెలుగుతున్నాయి. వేసవికాలంలో విద్యుత్‌ను ఆదా చేయాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇప్పటికైనా నేషనల్ హైవే అధికారులు స్పందించి పగలు లైట్లు వెలగకుండా రాత్రి పూట మాత్రమే వెలిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## మతిస్థిమితం లేని మహిళపై లైంగిక దాడి

**పులివెందుల, ఏప్రిల్ 19 (జనస్వరం) :** ఉమ్మడి కడప జిల్లా గాలివీడు మండలంలో మతిస్థిమితం లేని మహిళపై ఓ వ్యక్తి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో మహిళపై వెంకటరమణ లైంగిక దాడికి యత్నించాడు. బయట ఆడుకుంటున్న పిల్లలు ఇది గమనించి కేకలు వేయగా నిందితుడు వెంటనే అక్కడి నుంచి పారిపోయాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడి కోసం గాలిస్తున్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీరామరక్షా రథయాత్ర





**యలమంచిలి/అచ్యుతాపురం, ఏప్రిల్ 19 (జనస్వరం) :** మండలంలోని తంతడి, రాజన్నపాలెం, గండివాని పాలెం, దోసూరు, మడుతూరు, రామన్నపాలెంలో విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించిన శ్రీరామరక్షా రథయాత్ర భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి గ్రామంలోనూ శ్రీరామ రక్షా రథం కోసం మంగళ హారతులతో, కోలాటాలతో, భజనలు, కీర్తనలుతో పొలిమేర దగ్గర ఎదురుచూస్తూ రథం రాగానే ఘనంగా స్వాగతం పలికి గ్రామాల్లోకి తీసుకెళ్ళి అయోధ్య రాముడే మా గ్రామానికి వచ్చాడని ఆనందోత్సాహాలతో దర్శించుకున్నారు. ప్రతి గ్రామంలోనూ ప్రసాదం వితరణ చేశారు. ముఖ్యఅతిథిగా యలమంచిలి పురపాలక సంఘం చైర్ పర్సన్ పిల్లా రామకుమారి హాజరయ్యారు. కోలాట బృందాల కళాకారులను అభినందించారు. ఎస్ఎస్ఎఫ్ గంగాధర్, రాజాన సన్యాసి నాయుడు, కూండ్రపు నాయుడు, కొల్లి అప్పారావు, సర్పంచులు రాజాన నానాజీ, మోటూరు సంజీబు, ధర్మ రెడ్డి నాయుడు బాబు, లాలం శ్రీను, ధర్మ రెడ్డి రాము, జువ్వాల నాయుడు, శర్మ మాస్టారు, చోడపల్లి సత్యం పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

**ఎస్సై వెంకటరమణ**





**చింతపల్లి, ఏప్రిల్ 19 (జనస్వరం) :** గ్రామ పరిసరాల పరిశుభ్రత ఒక్క సాధ్యం కాదని, పరిసరాల పరిశుభ్రతను అందరు బాధ్యతగా తీసుకొని చేస్తే పరిసరాల పరిశుభ్రంగా ఉండడంతో పాటు ఆరోగ్యవంతమైన ప్రాంతంగా ఉంటుందని ఎస్సై లు ఎం వెంకటరమణ, వెంకటేశ్వరరావు అన్నారు. చింతపల్లి సబ్ డివిజన్ ఏఎస్పి నవజ్యోతి మిశ్రా ఆదేశాల మేరకు సీఐ వినోద్ బాబు పర్యవేక్షణలో శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి చాలా అనువుగా ఉంటుందన్నారు. గ్రామాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల చెంత పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడమే కాకుండా, పేరుకుపోయిన వ్యర్థాలను తొలగిస్తే ఆ ప్రాంతం పరిశుభ్రంగా ఉంటుందన్నారు. రోడ్లు, దుకాణ సముదాయాల వద్ద పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కారణంగానే స్వచ్ఛంద స్వచ్ఛభారత్ నిర్మాణానికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ జాతర ఏర్పాట్లపై బాబు సమీక్ష



**చింతపల్లి, ఏప్రిల్ 19 (జనస్వరం) :** చింతపల్లి గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహెూత్సవం విజయవంతంగా జరగేందుకు అవసరమైన ఏర్పాట్లను వేగంగా పూర్తి చేయాలని చింతపల్లి సీఐ వినోద్ బాబు తెలిపారు. శనివారం ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దురియ హేమంత్ కుమార్, ప్రధాన కార్యదర్శి పసుపులేటి వినాయకరావుతో కలిసి యూత్ శిక్షణ కేంద్రంలో సమావేశమై ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్యంగా, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో త్రాగునీటి అవసరాలను తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జాతర సమయంలో ఏవైనా అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామస్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు. అనుకోకుండా ఏదైనా ఘటన చోటు చేసుకున్న వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో చింతపల్లి ఎస్ఐలు ఎం.వెంకటరమణ, వెంకటేశ్వరరావు తదితరులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల అభివృద్ధి, సంక్షేమమే అజెండా

- పాలకొల్లులో అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్న మంత్రి రామానాయుడు
- రూ.కోటి ఇరవై లక్షల అభివృద్ధి పనులు
- శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి రామానాయుడు



**పాలకొల్లు, ఏప్రిల్ 19 (జనస్వరం) :** పాలకొల్లులో రూ.కోట్ల నిధులతో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులు శరవేగంగా పరుగులు పెడుతున్నాయని, ప్రజల అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా తాను పని చేస్తున్నానని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. శనివారం రూ.కోటి ఇరవై లక్షలతో పలు అభివృద్ధి పనులకు మంత్రి రామానాయుడు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. పదో వార్డు జి ప్లస్ వన్ కాలనీలో 40 లక్షలతో మంచినీటి సరఫరా పైపులైన్ పనులకు, 9వ వార్డు ఆదిత్య కాలనీలో 8.30 లక్షలతో సిమెంట్ రహదారి నిర్మాణ పనులకు, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద 40 లక్షలతో సిమెంట్ రహదారి నిర్మాణ పనులకు, 31వ వార్డు క్రిస్టియన్ పేటలో 14.5 లక్షలతో సిమెంట్ రోడ్ నిర్మాణ పనులకు కుటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. పశువుల ఆసుపత్రి ప్రాంతంలో 15 లక్షలతో డాగ్ స్టెరిలైజేషన్ షెడ్డు, ఆపరేషన్ థియేటర్లను ప్రారంభించారు. ఆయా ప్రాంతాల్లో మంత్రి రామానాయుడుకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చి దీవించారు. ఈ కార్యక్రమాల సందర్భంగా మంత్రి రామానాయుడు విలేకరులతో మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో పట్టణంలో రూ 240 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టగా జగన్ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి పనులు జరగకపోగా అభివృద్ధిని ఇరవై ఏళ్ల వెనక్కి తీసుకువెళ్లారన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వంలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపడుతున్నామని పనులన్నీ పూర్తయితే సమగ్ర అభివృద్ధితో అగ్రస్థానంలో నిలుపుతామన్నారు. టిడ్కో గృహాల కాలనీ ప్రాంతంలో నరసాపురం ప్రధాన కాలవపై రెండు కోట్లతో కాలిబాట వంతెన నిర్మిస్తున్నామని, రూ.50 లక్షలు నిధులు ఉంటే ఇరిగేషన్ నుంచి మరో రూ.కోటి 50 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో వంద పడకల ఆసుపత్రికి రూ.12.60 కోట్లు నిధులు తీసుకొస్తే సంవత్సరంలో పూర్తి కావలసిన పనులు గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్లలో పూర్తి కాలేదన్నారు. జరిగిన పనుల్లోనూ నాణ్యత ప్రమాణాలు పాటించలేదన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఆసుపత్రి భవన పనులతో పాటు ఎన్టీఆర్ కళాక్షేత్రం, అంబేద్కర్ భవనం, గౌడ శెట్టిబలిజ సామాజిక భవనం, ముస్లిం షాదీ ఖానా, రామగుండం, అంబేద్కర్ ఉద్యానవనాలు, కైలాస వనం తదితర అభివృద్ధి పనులన్నిటిని పూర్తి చేసే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రజల కోసం నిస్వార్థంగా పని చేస్తున్నట్లు మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, బోనం చినబాబు, తులా రామలింగేశ్వరరావు, యర్రంశెట్టి పద్మారావు, జక్కంపూడి కుమార్, శిడగం సురేంద్ర, బత్తుల మేరీ నిర్మల కుమారి, ఆనంద్, పిసిని రాము, బిరుదుకోట శేఖర్, మల్లంపల్లి పకీర్ బాబు, ధనాన్ని సూర్య ప్రకాష్, సబ్బితి వెంకటరెడ్డి, కిలారి రామారావు, పొట్నూరి శ్రీనివాసరావు, మండ అవినాష్, కొండేటి నరేష్, పీతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి పనులపై సమీక్ష :**

పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులతో మంత్రి రామానాయుడు సమీక్ష నిర్వహించారు. స్థానిక క్రిస్టియన్ పేటలో ప్రజల మధ్య నిర్వహించిన ఈ సమీక్షలో అధికారుల నుంచి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతంగా పూర్తిచేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎక్కడ లోపం జరిగినా క్షమించేది లేదని మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు. పనులకు సంబంధించి పలు సూచనలు చేశారు.

## సంబంధం లేకుండా మాట్లాడటమే రోజా నైజం

**జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన**



**తిరుపతి, ఏప్రిల్ 19 (జనస్వరం) :** సంబంధం లేకుండా మాట్లాడటమే మాజీ మంత్రి రోజా నైజమని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ టీటీడీ దేవస్థానానికి సంబంధిత గోశాలను సందర్శించేందుకు వెళ్తున్న సమయంలో స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలతో పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నట్లు వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. మంత్రిగా, మహిళగా కొన్ని హద్దులు ఉంటాయని, వాటిని కూడా మర్చిపోయి.. గోశాల మీద మాట్లాడటం మానేసి మిగతా నాయకులకు ఎక్కడ ఎక్కువ మార్కులు పడిపోతాయోనని, కాస్త ఓవర్ యాక్షన్ చేసి జగన్ రెడ్డి దగ్గర ఎక్కువ మార్కులు సాధించేందుకు ప్రయత్నం చేశారని ఎద్దేవా చేశారు. అసలు చేయాల్సిన దానిని పక్కన పెట్టి మేకప్‌లు సరిచేసుకుంటూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల మీద వ్యక్తిగత విమర్శలకు తెర లేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక మహిళగా, ఒక తల్లిగా గతంలో మీరు మీ కుమారుడికి కారు కొంటే.. దానిని బాగా ట్రోల్ చేశారని దాదాపు ఏడ్చిన సంఘటన ఇప్పటికి గుర్తు ఉందని తెలిపారు. తల్లిగా, బాధ తనకు తెలుసని, పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ అగ్ని ప్రమాదంలో గాయపడినప్పుడు ఎక్స్ వేదికగా పోస్టు చేసి సాను భూతి తెలిపారు.. కానీ, రోజా విషపు బుద్ధి తన మాటల్లో బయటపడింది. దైవం కక్ష్య పూరితంగా వ్యవహరిస్తారంటూ మాట్లాడిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బిడ్డ ప్రమాదం బారినపడినప్పుడు ఆ తల్లి హృదయం ఎంత కలత చెందిందో సాటి తల్లిగా మీకు తెలియదా అంటూ ప్రశ్నించారు. బిడ్డ క్షేమంగా బయటపడిన తరువాత మన మతస్తులు కాకపోయిన స్వామి వారి మీద విశ్వాసం ఉంచి బిడ్డకు బాగు అయితే కొండకు వస్తానని మొక్కుకుని... కుదుటపడిన తరువాత స్వామి వారికి తల నీలాలు సమర్పించారని కొనియాడారు. రోజా చేసిన దిగజారుడు వ్యాఖ్యలకు ధీటుగా, ఆమె భాష లోనే సమాధానం చెప్పగలిగినా.. విలువలతో చేస్తున్న రాజకీయాలు అడ్డుపడుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఏ మంత్రి గానీ, ఎమ్మెల్యే గానీ అనుభవించని ప్రోటోకాల్.. మాజీ మంత్రి రోజా మాత్రం అనేక మార్లు (లెక్క లేనన్ని సార్లు) వినియోగించుకున్నారని ఎద్దేవా చేశారు. రోజా ఫోటోగ్రాఫర్ మెడలో శిలువ బొమ్మ వేసుకున్న తిరుమల స్వామి వారి దేవస్థానం ముందు తిరిగారు.. మీరు ఓడిపోయినందుకు అదే కారణం అయి ఉండొచ్చు అని చెప్పొచ్చు.. లేదా మీ పార్టీ అధ్యక్షుడే తిరుమల దేవస్థాన సెట్‌ను తన భార్య మీద ప్రేమతో తాడేపల్లి ప్యాలెస్‌లో వేయించుకున్నారు.. దీని ఫలితమే పార్టీ మూసుకునే పరిస్థితి వచ్చిందని చెప్పొచ్చా.. అమరావతి రైతుల కన్నీరే మీ నాశనానికి కారణమని చెప్పమంటారా.. అని ఆగ్రహంగా ప్రశ్నల వర్షం కురిపించారు. ఏ సమస్య మీద పోరా టం చేసేందుకు వచ్చారో.. దాని మీద మాట్లాడటం మానేసి.. సంబంధం లేని వ్యాఖ్యాలు చేయడం ఎంతవరకు సమంజసమో తెలుసుకోవాలన్నారు. వార్తల్లో మీరే కనిపించాలని ఇష్టారాజ్యంగా మాట లు మాట్లాడేస్తే... కనీస విలువలు గుర్తుకు రావడంలేదా.. అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీలాంటి వారు రాజకీయాలకు ఎంత దూరం ఉంటే అంత మంచిదని ప్రజలు తెలుసుకునే రోజు అతి దగ్గర్లోనే ఉందని తెలిపారు.

## నేడు ఎన్టీఆర్ భవన్‌లో చంద్రబాబు జన్మదినోత్సవ వేడుకలు

**మంగళగిరి, ఏప్రిల్ 19 (జనస్వరం) :** టీడీపీ జాతీయ అధ్యక్షులు, సీఎం చంద్రబాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కేంద్ర కార్యాలయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు మాట్లాడుతూ ఉదయం 8:30 గంటలకు పార్టీ నేతలు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలియజేయనున్నట్లు తెలిపారు. అనంతరం పార్టీ తరఫున ప్రత్యేక పాటను విడుదల చేయనున్నారు. అదే విధంగా సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కమిషనర్ సూర్య తేజను మర్యాదపూర్వకంగా కలిసిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు, ఏప్రిల్ 19 (జనస్వరం) :** నెల్లూరు నగర కమిషనర్ సూర్య తేజ బదిలీ అయిన సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి శనివారం కమిషనర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ సూర్యతేజని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి శాలువా కప్పి, బొకే ఇచ్చి ఘనంగా సన్మానించారు. అనంతరం సుదీర్ఘంగా చర్చించారు.

## నష్టపోయిన ప్రతి అరటి రైతును ఆదుకుంటాం



**పులివెందుల, ఏప్రిల్ 19 (జనస్వరం) :** ప్రకృతి వైపరీత్యాలకు దెబ్బతిన్న ప్రతి అరటి రైతును ఆదుకుంటామని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి, తుంగభద్రా హై లెవెల్ కమిటీ చైర్మన్ జోగి రెడ్డిలు స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని వేముల మండలం వేల్పల గ్రామంలో గాలివాన బీభత్సానికి దెబ్బతిన్న అరటి తోటలను శనివారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా సాగుకు వెచ్చించిన పెట్టుబడి తదితర అంశాలను తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దెబ్బతిన్న అరటి తోటలకు హెక్టారుకు రూ.35 వేల చొప్పున పరిహారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ విషయాన్ని గత నెల 22న లింగాల మండల రైతులకు మంత్రి అచ్చం నాయుడు హామీ ఇచ్చిన విషయాన్ని వారు గుర్తు చేశారు. పులివెందుల ప్రాంతంలో అరటి తోటలతో పాటు మిగిలిన పంటల పరిస్థితిని కూడా టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారన్నారు. చంద్రబాబు కూడా సానుకూలంగా స్పందించినట్లు వారు వెల్లడించారు. దెబ్బతిన్న ప్రతి రైతుకు కూటమి ప్రభుత్వం వెన్నుజన్నుగా నిలుస్తుందని వారు రైతులకు హామీ ఇచ్చారు.

## అలుపెరుగని పోరాట యోధుడు సీఎం చంద్రబాబు

- ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు



**ఏలూరు, ఏప్రిల్ 19 (జనస్వరం) :** అలుపెరుగని పోరాట యోధుడు, నవ్యాంధ్రప్రదేశ్ సృష్టికర్త, టీడీపీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి యావత్ ఆంధ్ర రాష్ట్ర ప్రజల తరఫున, ఏలూరు నియోజకవర్గ ప్రజల తరఫున, ఉమ్మడి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తల తరఫున 75వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు అంటే తెలుగువారి ఆత్మవిశ్వాస ప్రతీక, రాజకీయం విజ్ఞానం కలగలిసిన అరుదైన ప్రతిభ అని, ఆధునిక యువతకు వారు స్ఫూర్తి ప్రదాత అని, అందరిని అక్కున చేర్చుకునే ఆత్మీయ నేస్తం, తిరుగులేని ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పని చేసిన అనుభవం, విజన్ ఉన్న, అడ్మినిస్ట్రేటివ్ గల చంద్రబాబు నాయుడు నాయకత్వం ఇటు ఆంధ్ర ప్రదేశ్లో 2014 నుండి 19 వరకు, 2024 నుండి 29 వరకు ముఖ్యమంత్రిగా తన విశిష్ట సేవలను ఆంధ్ర రాష్ట్రానికి అందజేస్తున్నారని, వారి సారథ్యంలో ఎన్డీఏ కూటమిలో భాగంగా, నవ్యాంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లోనూ ముందుకు పోవాలని, విద్యారంగం, వైద్యరంగం, ఉపాధి అవకాశాలు లేని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా, నూతన ఇండస్ట్రీ విధానాన్ని సృష్టించే విధంగా, ఈరోజు అన్ని రంగాల్లో కూడా ముందుకు తీసుకెళ్తూ, కూటమి ప్రభుత్వానికి సారథి వహిస్తున్న నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో, అన్ని రంగాల్లోనూ ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందే విధంగా, వారి నిర్ణయాలు ఉంటున్నాయని, భవిష్యత్తులో కూడా మంచి మంచి ఆలోచనలతో, పేద ప్రజలకు ఉపయోగపడే మంచి మంచి పథకాలతో ఆంధ్ర రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే విధంగా, ఆ భగవంతుడు ఏడు కొండల వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు వారిపై ఎల్లప్పుడూ ఉండాలని, వారికి మంచి ఆరోగ్యాన్ని, మంచి ఆలోచనలను, అన్ని రకాలుగా వారిని ఆశీర్వదించి రాష్ట్రానికి మంచి జరిగే విధంగా, రానున్న రోజుల్లో నవ్యాంధ్రప్రదేశ్ భారత దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దే విధంగా వారి ప్రణాళికలు కొనసాగించే విధంగా ఆ భగవంతుడు అన్ని రకాలుగా ఆశీర్వాదాలు అందజేయాలని కోరి ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలి



**పులివెందుల, ఏప్రిల్ 19 (జనస్వరం) :** పారిశుధ్య కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలని వైసీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఆ మేరకు వారందరూ వేంపల్లి పంచాయతీ కార్యాలయం ఎదుట శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. పంచాయితీకి ఈవో నియమించడంతోపాటు పారిశుధ్య కార్మికులకు తక్షణమే వేతనాలు చెల్లించాలని వారు మరో సారి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునీర్ భాషా, రవిశంకర్ గౌడ్ ఇతరత్రా నాయకులు పాల్గొన్నారు.

# పాలకొల్లులో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**- పార, గుణపం చేతపట్టి పనుల్లో పాల్గొన్న మంత్రి నిమ్మల**

**- సీఎం చంద్రబాబు పిలుపుతో కార్యక్రమం నిర్వహణ**



**పాలకొల్లు, ఏప్రిల్ 19 (జనస్వరం) :** పట్టణంలో రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు శనివారం స్వయంగా పారిశుధ్య పనులు చేపట్టారు. పారిశుధ్య కార్మికులతో మమేకమై పెరిగిపోయిన చెత్తను తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చిన స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడో శనివారం ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణ పరిధిలోని సబ్ రిజిస్టర్ ఆఫీస్ సమీప తాగు, సాగు నీరు అందించే పంట కాలువ పొడవునా పేరుకుపోయిన చెత్త చెదారం, వ్యర్థ పదార్థాల గుట్టలను పార, గునపం చేత పట్టి తొలగించే పనులు చేశారు. కార్మికులతో కలిసి ట్రాక్టర్లో ఉత్సాహంగా ఎగుమతి చేశారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా శరీరమంతా చెమటలు కారుతున్నా మంత్రి రామానాయుడు ఏమాత్రం లెక్క చేయకుండా, పారిశుధ్య పనుల్లో నిమగ్నమయ్యారు. అక్కడ ఉన్న చిన్నారులతోనే కొద్దిసేపు గడిపి స్వయంగా బిస్కెట్లను తినిపించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చాలని సీఎం చంద్రబాబు పరిశుభ్రత కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు, అధికారులతో ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలని ఇచ్చిన పిలుపుని అందుకొని ప్రతి నెల మూడో శనివారం జరిగే కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా మెలగాలంటే మన శుభ్రతతో పాటు పరిసరాలు శుభ్రతగా ఉండాలన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో మురికి ఆంధ్రప్రదేశ్‌గా మారడంతోపాటు 80 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చారన్నారు. ఆనాడు పట్టణ ప్రజలపై చెత్త పన్ను వేసినందునే జగన్‌కు చరమగీతం పాడారని, నేడు ఆ చెత్తపై పనులు కుటమి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. సీఎం చంద్రబాబు చెత్త ద్వారా సంపదను సృష్టించేలా స్వచ్ఛ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ కోసం కృషి ,పట్టుదలతో స్వచ్ఛ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని మంత్రి రామానాయుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయసారధి, పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, బోనం చిన బాబు, ధనాని సూర్య ప్రకాష్, బిరుదు కోట సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణానికి పెను ప్రమాదకరంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాలు

**- ప్రజావగాహనతోనే ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధ్యం**

**- సమాజ శ్రేయస్సులు, మేధావులు, స్వచ్ఛంద సంస్థలు స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలి**

**- గుంటూరు జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి**



**గుంటూరు, ఏప్రిల్ 19 (జనస్వరం) :** రోజు రోజుకి మారుతున్న మనిషి ఆధునిక జీవన పరిణామ క్రమంలో ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం ఊహించని స్థాయిలో పెరిగిపోయిందని, ఈ క్రమంలో కొండలా పేరుకుపోతున్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలు పర్యావరణానికి పెనుప్రమాదంగా మారాయని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం శ్రీనివాసరావుతోటలో జరిగిన ర్యాలీలో అయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ చెక్ అనే థీమ్‌తో జరిగిన ఈ కార్యక్రమంలో ఇల్లు, దుకాణాల్లో ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సచివాలయం సిబ్బంది ఆర్ఆర్ఆర్ సెంటర్ల ద్వారా సేకరించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ప్రజలు, వ్యాపారులు తమ ఇళ్లల్లో దుకాణాల్లో పాడైపోయిన ఫోన్, టీవీ, వాషింగ్ మిషన్, కంప్యూటర్లు, మిక్సీల వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను ఎప్పటికప్పుడు తొలగించాలని కోరారు. కొన్నిటిని రీసైక్లింగ్ చేయటం ద్వారా ఆదాయన్ని కూడా పొందవచ్చున్నారు. విచ్చలవిడిగా పేరుకుపోతున్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణంతో పాటూ ప్రజారోగ్యం కూడా దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజావగాహన ద్వారానే ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధ్యమౌతుందన్నారు. పర్యావరణ పరిరక్షణలో స్వచ్ఛంద సంస్థలు, మేధావులు భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల పిలుపునందుకొని అందరం కలిసికట్టుగా పర్యావరణాన్ని కాపాడుకుందామని ఆళ్ళ హరి అన్నారు. తొలుత రాఘవయ్య పార్కు నుంచి అచ్చయ్యడాబా సెంటర్ వరకు సచివాలయం సిబ్బంది, విద్యార్థులు, స్థానిక ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. వారితో స్వచ్చాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పరిసరాలను శుభ్రం చేసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో జనసేన నగర కార్యదర్శి షేక్ మెహబుబ్ బాషా, టీడీపీ నేతలు షేక్ నాగుర్, షేక్ సుభాని, ఆదం, గిలక్కోడి ప్రసాద్, నాగుర్ వలి, బీజేపీ నేత అప్పిశెట్టి రంగా, మంత్రి లోకేష్, సచివాలయం సిబ్బంది వరలక్ష్మి, సంధ్య, కమల, బ్రాహ్మణి, లింగాచారి, వేస్లీ, డోలా లక్ష్మి, దివ్య, మౌనిక, సుజాత, బుల్లి, అనూష, ప్రభు, అబ్దుల్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## భావితరాల భవిష్యత్తు సీఎం చంద్రబాబు నాయుడే

**సీఎంకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**



**విజయవాడ, ఏప్రిల్ 19 (జనస్వరం) :** దార్శనికుడు, సంపద సృష్టికర్త, స్వర్ణాంధ్ర రథసారథి, విజన్ గల మహోన్నత నాయకుడు, సంక్షోభాన్ని సంక్షేమంగా మార్చే మేధావి సీఎం చంద్రబాబు ఒక్కరే భావితరాలకు బంగారు భవిష్యత్తు అందిస్తారని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. ఆదివారం సీఎం చంద్రబాబు 75వ జన్మదినం సందర్భంగా ఆయనకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. "తెలుగుజాతి ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా, ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలవాలనే సంకల్పంతో స్వర్ణాంధ్ర విజన్ 2047 సాధన కోసం, పీ4 విధానంతో సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించి పేదరిక నిర్మూలన చేయాలనే సంకల్పంతో పాటు రాష్ట్ర సమగ్రాభివృద్దే ధ్యేయంగా అలుపెరగని కృషి చేస్తున్న నిత్య కృషివలుడు సీఎం చంద్రబాబు నాయుడు. నిత్యం అనేక సవాళ్లను ఎదుర్కొంటూ రాష్ట్రాభివృద్ధికి, సమాజ సంక్షేమానికి 75 ఏళ్ల వయస్సులో యువకుడిలా నిరంతరం శ్రమిస్తున్నారు. గత ప్రభుత్వం నాశనం చేసిన ప్రభుత్వ వ్యవస్థలను, అప్పుల పాలైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అలాగే, ఐటీ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి, యువతకు ఉద్యోగ అవకాశాల కోసం, పేదరిక నిర్మూలన కోసం రాత్రిపగలు శ్రమిస్తున్న మహోన్నత నేత చంద్రబాబు. సంపన్న వర్గాలు పేదలకు సాయంచేసి, వారిని కూడా పైకి తీసుకు వచ్చేందుకు పీ4 విధానాన్ని ప్రారంభిం చారు. ఈ విధానం ద్వారా పేదలకు చేయూత ఇచ్చేందుకు మార్గదర్శుల సంఖ్య రోజురోజుకు పెరిగి పోతోంది. అలాగే, బంగారు కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవకాశాలు మెరుగ వుతున్నాయి. ఎప్పటికప్పుడు నూతన ఆలోచనలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం నారా చంద్రబాబు నాయుడుపై ఆ భగవంతుడి చల్లని దీవెనలు, ఆరోగ్యవంతమైన జీవితాన్ని ప్రసా దించాలి" అంటూ ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

## ప్రజలకు మనమంతా ఆదర్శంగా నిలబడాలి

**సచివాలయ సిబ్బందికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచనలు**



**దెందులూరు, ఏప్రిల్ 19 (జనస్వరం) :** స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నియోజకవర్గంలో జరిగిన రహదారి శుభ్రత కార్యక్రమంలో భాగస్వామ్యం అయిన మండల పరిధిలోని సచివాలయ సిబ్బందిని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందించారు. గోపన్నపాలెంలోని ప్రభుత్వ వ్యాయామ కళాశాలలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ శనివారం జరిగిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఎంతోమంది ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది కూడా చెత్త సేకరణలో పాల్గొని ఎంతో అంకితభావంతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారని, ముఖ్యంగా మండలానికి చెందిన నాయకులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పనితీరు ప్రత్యేకంగా అభినందనీయమని తెలిపారు. ఇదే విధంగా ప్రజా ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది అంతా కూడా సమన్వయంతో నియోజకవర్గంలో జరిగే ప్రతి కార్యక్రమాలను కూడా విజయవంతం చేయాలని, మనం చేసే పనిని స్ఫూర్తిగా తీసుకొని ప్రజలు కూడా ప్రభుత్వ కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా భాగస్వామ్యం అవుతారని తెలిపారు. గ్రామాల్లో ఎక్కడా కూడా చెత్త తిరిగి పేరుకుపోకుండా ఉండడానికి స్థానిక హెూటళ్లకు, షాపులు, నిర్వాహకులకు ప్రతి ఒక్కరికి కూడా చెత్త డబ్బాలు ఏర్పాటు చేసుకోవడంపై పూర్తిస్థాయి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు), ఎమ్మార్వో సుమతి, ఎంపీడీఓ శ్రీదేవి, గారపాటి సీత, బొడ్డేటి మోహన్, కొండయ్య చౌదరి, లావేటి శ్రీను, పలువురు కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ జూనియర్ కళాశాల విద్యార్థులను అభినందించిన మేయర్



**నెల్లూరు, ఏప్రిల్ 19 (జనస్వరం) :** ఇంటర్మీడియట్ 2025 పరీక్ష ఫలితాల్లో మునిసిపల్ జూనియర్ కళాశాల నెల్లూరు విద్యార్థులు ఉన్నత ప్రతిభను ప్రదర్శించారని నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ విద్యార్థులను అభినందించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు మేయర్ ను శనివారం కలుసుకున్నారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను సుహోర్తి 974 మార్కులు, హేమంత్ 964మార్కులు, షమ్మతమ్మీ 950 మార్కులు సాధించగా, సీనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో రమ్య 978, సౌమ్య 946, కల్పన 933 మార్కులు సాధించారని తెలిపారు. జూనియర్ ఇంటర్ విభాగంలో 470 కు గాను అర్షియా 458 మార్కులు, జయాశ్రీ 453 మార్కులు, హసీద్ 450 మార్కులు, ఈశ్వర్ 446 మార్కులు సాధించి కార్పొరేట్ కళాశాలలకు దీటుగా నిలిచారని మేయర్ అభినందించారు. కార్పొరేట్ కళాశాలల మాదిరిగా మార్కులు సాధించి ఆదర్శంగా నిలిచారని, ఎటువంటి ఫీజులు లేకుండా ఉచితంగా ఇంటర్మీడియట్ విద్యను అందిస్తున్న మునిసిపల్ జూనియర్ కళాశాలలో తమ పిల్లలను చేర్పించి ఉచితంగా విద్యను అభ్యసించవలసిందిగా తల్లిదండ్రులకు మేయర్ తెలియజేశారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలను సాధించి మునిసిపల్ జూనియర్ కళాశాల అభివృద్ధికి పాటుపడుతున్న లెక్చరర్స్‌ను ఈ సందర్భంగా మేయర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, లెక్చరర్లు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మలేరియా నియంత్రణే ధ్యేయం

**దోమల మందు పిచికారి చేయిస్తున్న వైద్యాధికారి రాజీవ్**



**కూనవరం, ఏప్రిల్ 19 (జనస్వరం) :** మలేరియా నియంత్రణే ధ్యేయంగా నిర్వహిస్తున్న దోమల మందు పిచికారీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి రాజీవ్ అన్నారు. ఈ మేరకు ఆయన మండలంలోని మెట్ట రామవరం బోదునూరు కోళ్లపాడు, గ్రామంలో ప్రతి ఇంటికి మొదటి విడత దోమల మందు పిచికారి కార్యక్రమాన్ని శుక్రవారం స్ప్రేయింగ్ చేస్తున్న తీరును పరిశీలించి, ఇళ్లలో ఉన్న ఎన్ని గదులకు పిచికారీ చేస్తున్నదీ డాక్టర్ రాజీవ్ గమనించారు. దోమల మందు ఏసిఎం5శాతం రసాయనం వినియోగించే మోతాదు, స్ప్రే చేసిన ఇళ్ల వివరాలపై ఆరా తీశారు. గ్రామంలో జ్వరాలపై ఆరా తీసి, జ్వర లక్షణాలతో ఉన్న వ్యక్తికి అక్కడికక్కడే నిర్ధారణ పరీక్ష చేయించి మాత్రలు అందజేశారు. మన ఇంటి చుట్టుపక్కల పరిసరాల పరిశుభ్రత మన బాధ్యతని తెలిపారు. స్ప్రేయింగ్ ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మలేరియా, డెంగీ జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్త పడొచ్చన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాసరావు, ఆరోగ్య కార్యకర్త రామకృష్ణ, ఏఎన్ఎం దివ్యభారతి ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## సబార్డినేట్ రూల్స్ ప్రకారం పోస్టులు భర్తీ చేయండి

**- నిష్పత్తిలో ఉన్న లోపాలను తొలగించండి**

**- ఏపీటీ ఎఫ్ రాష్ట్ర నాయకులు**




**నంద్యాల, ఏప్రిల్ 19 (జనస్వరం) :** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల పక్షపాత వైఖరి విడనాడి పాఠశాలల అభివృద్ధి కోసం ఉపాధ్యాయ సంఘాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సబార్డినేట్ రూల్స్ ప్రకారం ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి ప్రకారం పోస్టులు భర్తీ చేయాలని ఏపీటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జిల్లాలోని ఏపీటీఎఫ్ కార్యాలయంలో ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఎం.రామచంద్రారెడ్డి ప్రధాన కార్యదర్శి కె.వి.శివయ్యలు మాట్లాడారు. ఏపీ సబర్డినేట్ సర్వీస్ రూల్స్ 1996 - 33(బి) ప్రకారం డీఎస్సీ సెలక్షన్ లిస్ట్ క్రమం మారకుండా మెరిట్ కమ్ రోస్టర్ విధానంలో ప్రమోషన్ సీనియారిటీ లిస్టులు తయారు చేయాలని డిమాండ్ చేశారు.కోర్టు తీర్పు ప్రకారం అప్గ్రేడ్ అయిన పోస్టులకు లాంగ్వేజ్ పండిట్లకు ప్రమోషన్ ఇచ్చిన తర్వాత అర్హులైన ఎస్జీటీలకు స్కూల్ అసిస్టెంట్ తెలుగు సోషల్ స్టడీస్ హిందీ సబ్జెక్టుల వారిగా ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలు ఉన్నత పాఠశాలలు విడివిడిగానే నిర్వహించాలన్నారు. ప్రాథమిక పాఠశాల అంటే తప్పనిసరిగా ఒకటి నుండి ఐదు తరగతులతో ఎస్జీటీలతో మాత్రమే బోధన జరపాలన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలలోని 6, 7, 8 తరగతులకు సబ్జెక్టు టీచర్లతోనే బోధన ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి మోడల్ ప్రాథమిక పాఠశాలకు పీఎస్‌హెచ్ఎం పోస్టు మంజూరు చేసి ఎస్జీటీలకు ప్రమోషన్ ఇవ్వటం ద్వారా భర్తీ చేయాలన్నారు. జీఓ నెంబర్ 117కు ప్రత్యామ్నాయంగా ఇచ్చిన మెమో ప్రకారం ప్రాథమిక పాఠశాలలో రోలు 120 దాటిన తర్వాత ఆరవ పోస్టు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ ఎం భాస్కర్ రెడ్డి జిల్లా సబ్ కమిటీ సభ్యులు ఎస్.జాకీర్ హుస్సేన్, శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, పుల్లయ్య, మధు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరి వీరేశలింగం ప్రతిష్టాత్మక రాష్ట్ర ప్రభుత్వ పురస్కార అవార్డు గ్రహీతకు సన్మానం



**నంద్యాల, ఏప్రిల్ 19 (జనస్వరం) :** రాష్ట్రస్థాయిలో కందుకూరి వీరేశలింగం జయంతి, తెలుగు నాటక రంగ దినోత్సవంలో, ఏపీ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్రస్థాయి కందుకూరి ప్రతిష్టాత్మక రంగస్థల లక్ష రూపాయల పురస్కారం అందుకున్న డాక్టర్ గుర్రాల రవి కృష్ణను శనివారం దివ్యాం గుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సంఘం నాయకులు శాలువా, పూలమాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవి కృష్ణ చేసిన సేవలకు ప్రత్యామ్నాయంగా ఈ అవార్డు రావడం గర్వకారణమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని, దివ్యాంగుల సంక్షేమానికి మరింత కృషి చేయాలని కోరారు. కొన్ని సంవత్సరాలుగా దివ్యాంగుల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతున్నాడని మరింత కాలం వారి సేవలు ఈ దివ్యంగుల సంక్షేమానికి అవసరమని కోరారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు ఎం.పీ.వి.రమణయ్య, సుబ్బారెడ్డి, వెంకటరావు, మధు కుమార్, అలా మధు, లయన్స్ క్లబ్ సభ్యుడు వాసు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి

**- కూనవరం వీఆర్ పురం మండల ప్రజలకు స్థానికంగా పునరావాసం ఏర్పాటు చేయాలి**

**- సీపీఐ డిమాండ్**



**కూనవరం, ఏప్రిల్ 19 (జనస్వరం) :** పోలవరం ముంపు ప్రాంతంలో అర్హులందరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని, కూనవరం వీఆర్ పురం మండల ప్రజలకు ఈ మండలాల్లోనే పునరావాసం ఏర్పాటు చేయాలని సీపీఐ నాయకులు శింగు నరసింహారావు డిమాండ్ చేశారు. కూనవరం వీఆర్ పురం మండలం కార్యకర్తల సమావేశం శనివారం పొట్టాబత్తుల సురేష్ అధ్యక్షతన స్థానిక సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న శింగు నరసింహారావు మాట్లాడుతూ పోలవరం ముంపుకు గురవుతున్న ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేసే విషయంలో ప్రభుత్వం చెప్పేదానికి ఆచరించే దానికి సంబంధం లేకుండా ఉందన్నారు. ఇప్పటికీ అనేకమంది అర్హులైన వారి పేర్లు లబ్ధిదారులు జాబితాలో చేర్చలేదని నిష్పాక్షితంగా వారందరికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చట్టంలో నిర్వాసితుడే మొదటి లబ్ధిదారుడు కావాలని ఉందని, కానీ ప్రభుత్వం ఈ విషయం ఇప్పటివరకు గుర్తించినట్లు కనిపించడం లేదన్నారు. ఇటీవల ప్రభుత్వం థర్డ్ పార్టీ సర్వే పేరుతో అనేకమంది అర్హులను తొలగించే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. సీపీఐ డివిజన్ కార్యదర్శి గుజ్జ మోహన్ రావు మాట్లాడుతూ కూనవరం వీఆర్ పురం మండలాల్లో నివాసానికి సాగుకు అనుకూలమైన అటవీ భూములు ఉన్నాయని ప్రభుత్వం వెంటనే సర్వే చేసి ఇక్కడే నివాసం ఉంటామని కోరుకున్న ప్రజలందరికీ ఇండ్ల స్థలాలు ప్రతి కుటుంబానికి ఒక హెక్టారు సాగుభూమి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు సీపీఐ పోరాడుతుందని చెప్పారు. గ్రామ గ్రామాన మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలని కార్యకర్తలకు బోధించారు. ఈ కార్యక్రమంలో కూనవరం మండల కార్యదర్శి లంబు శ్రీనివాసరావు, వీఆర్ పురం మండల కార్యదర్శి కర్నాటి రాంబాబు (ఏసు), సూరం వెంకటేశ్వర్లు, పుట్టి కృష్ణార్జునరావు, ఎడ్ల గణేష్, సూరం ముత్యం, పుట్టి గణపతి, బుడపటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నగడ్డ మలుపులో అగ్ని ప్రమాదానికి గురైన వాహనం

**తప్పిన పెను ప్రమాదం**



**చింతపల్లి, ఏప్రిల్ 19 (జనస్వరం) :** చింతపల్లి నుండి నర్సీపట్నం వైపు ప్రయాణిస్తున్న మహేంద్ర సుప్రోవిక్స్ వాహనం (AP39TN9664) చిన్నగడ్డ గ్రామ సమీప మలుపు వద్ద అకస్మాత్తుగా అగ్ని ప్రమాదానికి గురైంది. వాహనం ముందు భాగంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో డ్రైవర్ తన చాకచక్యంతో వాహనాన్ని వెంటనే నిలుపుదల చేసి ప్రాణాలను రక్షించుకున్నాడు. ఈ ఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకున్నదిగా సమాచారం. మంటలు చెలరేగిన సమయంలో వాహనంలో ఎవరూ లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పింది. మంటలు ఎగిసి పడటంతో చింతపల్లి-నర్సీపట్నం ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సుమారు రెండు గంటలపాటు నిలిచిపోయింది. రేవు పోలవరం ప్రాంతానికి చెందిన ఈ వాహనం, చింతపల్లి నుంచి తిరిగి నర్సీపట్నం వైపు వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. డ్రైవర్ పరార్‌లో ఉన్నట్లు సమాచారం. సంఘటనపై సంబంధిత అధికారులు స్పందించడంతో సహాయక చర్యలు చేపట్టారు. ప్రజలు ఇటువంటి సంఘటనలపై అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులు సూచిస్తున్నారు.

# చింతపల్లిలో షటిల్ టోర్నమెంట్ ప్రారంభం

## గిరిజన సంక్షేమ మాజీ మంత్రి బాలరాజు



**చింతపల్లి, ఏప్రిల్ 19 (జనస్వరం) :** గ్రామదేవత శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని చింతపల్లిలో షటిల్ టోర్నమెంట్‌ను గిరిజన సంక్షేమ శాఖ మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు స్థానిక సీఐ వినోద్ బాబుతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బాలరాజు మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించడమే ముఖ్య ఉద్దేశమని, షటిల్ టోర్నమెంట్‌లో కండరాలను బలపరచడమే కాకుండా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపడుతుందని, టోర్నమెంట్లో క్రీడాకారులు నైపుణ్యాలను పరీక్షించుకోవడానికి దోహదపడుతుందన్నారు. ఈ పోటీలలో విజయం సాధించిన జట్లకు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయభారతి తో కలిసి విజేతలకు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దురియ హేమంత్ కుమార్, పసుపులేటి వినాయకరావు, పోతురాజు బాలయ్య, ఎస్ఐలు వెంకటేశ్వరరావు, వెంకటరమణ, ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ కోరాబు బాలం పడాల్, ఎంపీటీసీ సభ్యురాలు ధారలక్ష్మి, చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డి సత్యనారాయణ (సతీష్) ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జెఈఈ మెయిన్స్‌లో 1911 ర్యాంకు సాధించిన కత్తిపూడి విధ్యార్థి నాగసాయి



**శంఖవరం, ఏప్రిల్ 19 (జనస్వరం) :** శుక్రవారం రాత్రి విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శంఖవరం మండలంలోని కత్తిపూడి గ్రామానికి చెందిన గౌతు పూర్ణ అఖిలేష్ నాగసాయి తన సత్తా చాటాడు. ఆల్ ఇండియా స్థాయిలో జెఈఈ మెయిన్స్‌లో 99 పర్సంటైల్ సాధించి, జనరల్ ఇడబ్ల్యు ఎస్ విభాగంలో 1911 ర్యాంకును సాధించడంతో నాగసాయి తల్లితండ్రులు గౌతు సత్యనారాయణ (బుజ్జి), సీతా రామలక్ష్మి, పెదనాన్న గౌతు నాగు (వైసీపీ నేత) కుటుంబంలో సంతోషంతో పండుగ వాతావరణం నెలకొంది. నాగసాయి ఇంటర్మీడియేట్ (ఎంపిసి)లోనూ 957 మార్కులు సాధించి, మంచి ప్రతిభ కనబర్చాడు. గ్రామీణ ప్రాంతమైన కత్తిపూడి గ్రామానికి చెందిన నాగసాయి చదువులో పట్టుదల ఎంతైనా, ఏమైనా రాణించవచ్చని నిరూపించాడు. నాగసాయి చదువులో వికసించడంతో కత్తిపూడి గ్రామస్తులు నాగసాయిని శుభాకాంక్షలతో ముంచెత్తి, మరిన్ని ఉన్నత చదువులు చదివి, ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు.

# ది పాయకరావుపేట మండల రూరల్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "రన్ ఫర్ జీసస్"






**పాయకరావుపేట, ఏప్రిల్ 19 (జనస్వరం) :** ది పాయకరావుపేట మండల రూరల్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం "రన్ ఫర్ జీసస్" కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పాల్తేరులో గల షకీనా సిటీ ప్రాంగణంలో ప్రార్థన ప్రారంభించి ఎస్ నర్సాపురం - పాల్తేరు రోడ్డు మీదుగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని గ్రామీణ ప్రాంత సేవకులం దరూ ఈ కార్యక్రమానికి తరలి వచ్చారు. ఎస్ ఓబద్యా, ఎస్ జార్జ్, ఎస్ డానియల్, ఎస్ ఏసురత్నం ఆధ్వర్యంలో రెవ కె ఎస్ ఆర్ థామస్ అధ్యక్షతన వివిధ అంశముల కొరకు ప్రార్థనలు జరిపించారు. రన్ ఫర్ జీసస్ అనగా " ఏసు కొరకు పరుగు " అని ఈ లోకానికి ఏసుక్రీస్తు వారు నశించిన ప్రతి ఆత్మను రక్షించుటకు వచ్చారని తెలియజేస్తూ ఆయన కొరకు మనం ఈ లోకంలో ఉన్నప్పుడు పరుగెత్తాలని కెఎస్ఆర్ థామస్ అన్నారు. రెవ ఏసురత్నం మాట్లాడుతూ నేటి క్రైస్తవ సమాజం ఎదుర్కొం టున్న పరిస్థితులను గూర్చి ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కెఎస్ఆర్ తామస్, ఉపాధ్యక్షులు ఎస్ సామ్యూల్, సెక్రటరీ ఎస్ జాన్ కాల్విన్, జాయింట్ సెక్రటరీ జి జోషి, ట్రెజరర్ కె జాషువా, కమ్యూనికేషన్ సెక్రటరీ ఎస్ ప్రభు రాజు, ఈసీ సభ్యులు జి మోజెస్ రత్నవల్లి, ఎ ఆనంద్ జోషి, కె జయరాజు, బెంజిమెన్, ఎ నతానియేలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న సేవలో.. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి





**శ్రీశైలం, ఏప్రిల్ 19 (జనస్వరం) :** శ్రీశైలభ్రమరాంబమల్లికార్జున స్వామివార్లను తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుజాయ్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించు కున్నారు. స్వామివార్ల దర్శనార్థమై శనివారం సాయంత్రం ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న న్యాయమూర్తి దంపతులకు ఆలయ అధికారులు, అర్చక వేదపండితులు ఆలయ సంప్రదాయంలో భాగంగా స్వాగతం పలికారు. వీరు మల్లికార్జునస్వామి వారికి విశేష రుద్రాభిషేకం, శ్రీభ్రమరాంబ దేవికి విశేష కుంకుమార్చనాదివిశేష పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఆలయ సంప్రదాయంలో భాగంగా అమ్మవారి ఆలయప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో న్యాయమూర్తి దంపతులకు అర్చక వేదపండితులు ఆశీర్వచనాలు వల్లించగా ప్రజాసంబందాల అధికారి టి. శ్రీనివాసరావు స్వామివార్ల శేషవస్త్రాలను, స్వామివార్ల జ్ఞాపిక, ప్రసాదాలను అందజేశారు.

# ఆంధ్రా యూనివర్సిటీలో ఘనంగా ఎస్సీ వర్గీకరణ విజయోత్సవం



**పాయకరావుపేట, ఏప్రిల్ 19 (జనస్వరం) :** ఆంధ్రా యూనివర్సిటీలో శనివారం ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ వేడుకలను ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సంధర్భంగా మున్నంగి నాగరాజు మాదిగ మాట్లాడుతూ... మాదిగ జాతి మహాత్ముడు మంద కృష్ణ మాదిగ కృషి, పట్టుదల కారణంగానే మాదిగ జాతి 30 ఏళ్ళ చిరకాల ఆకాంక్ష ఎట్టకేలకు నెరవేరిందని చెప్పారు. జాతి లక్ష్యాన్ని చేరుకునే విషయంలో ఎన్నో బాధలు, అవమానాలు, దుఃఖాన్ని దిగమింగి జాతిని విజయ తీరాలకు చేర్చిన పోరాట యోధుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అని కొనియాడారు. మాదిగ జాతి ఉద్యమంలో మన అమరవీరుల త్యాగం వృధా కాలేదన్నారు. వర్గీకరణ విచారణ జరుగుతున్న సంధర్భంలో సుప్రీం కోర్టులో కేంద్ర ప్రభుత్వం నుండి వర్గీకరణకు అనుకూలంగా అఫిడవిట్ దాఖలు చేసేందుకు కృషి చేసిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు విశాఖ జిల్లా తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఆంధ్రా యూనివర్సిటీ ప్రొఫెసర్ (డీన్) టీవీ కృష్ణ, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ, ఎమ్ఇఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు మల్లిపూడి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం ఆంధ్రా యూనివర్సిటీ మెయిన్ గేట్ ఎదురుగా మాదిగల ఆత్మ గౌరవ పతాకం దండోరా జెండాను ఆవిష్కరించారు. అక్కడ నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి ఆంధ్రా యూనివర్సిటీలో సామాజిక న్యాయ, సమానత్వానికి చిహ్నంగా ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్సీ వర్గీకరణ విజయ సారథి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, కార్యకర్తలు, అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొప్పుల వెంకటరావు, ఈవీఆర్వీ కుమార్, గౌటువాడ నర్సింగరావు, పెట్ల వెంకట రమణ, అలమండ ప్రసాద్, తొత్తరమూడి శ్రీనివాసరావు, కింతాడ రాజశేఖర్, అంజూరి దీపక్, కడితి సాధు రావు, గంట్యాడ అప్పలరాజు, దేవుపల్లి సంపూర్ణం, బాదం హనుమంతరావు, మల్లిపూడి శ్రీనివాస్, పద్మనాభం దేవుడు, అక్కిరెడ్డి అప్పలరాజు, మారేడుపూడి రమేష్, సవరపు జయ కుమార్, సామ్రాట్ కుమార్, కొక్కిలిగడ్డ విజయ్, కట్టమూరి మంగరాజు, ఒదురు జయ కుమార్, పెద్దాడ రాజు, డా. శామ్యూల్ జాన్, డా.చదువుల ఆశ కిరణ్, డా.ముసుగు ప్రసాద్, డా.పసలపూడి వెంకట రత్నం, డా.సుబ్రహ్మణ్యం, డా.మోరంపూడి వెంకట రత్నం, డా.తాళ్ళూరి రాజా, అరుగొలను రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలి బకాయిలు చెల్లించి, అడవి భూముల్లో ఉపాధి పనులకు అనుమతి ఇవ్వాలి : సీఐటీయూ



**యలమంచిలి/అచ్చుతాపురం, ఏప్రిల్ 19 (జనస్వరం) :** మండలంలోని ఎర్రవరం పంచాయతీలో ఉపాధి హామీ కూలీలకు పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించాలని, శనివారం పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము మాట్లాడుతూ అచ్చుతాపురం మండలంలో ఉపాధి హామీ కూలీల వేతనాలు సుమారు కోటి రూపాయలు పెండింగ్‌లో ఉందని, జిల్లావ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.55 కోట్లు ఉపాధి హామీ భకాయిలు తక్షణమే చెల్లించాలని, నెలల తరబడి బకాయిలు చెల్లింపులు చేయకపోతే కూలీలు ఎలా బతకలాంటు అగ్రహం వ్యక్తం చేశారు. మండు టెండలో పని చేస్తున్న కూలీలకు కనీసం టెంట్ సౌకర్యం కూడా కల్పించలేదని, గతంలో తట్టా, గునపం, పార, మంచినీళ్ళు, ట్రావిలింగ్, సమ్మర్ ఎలవెన్సు, పేస్లిప్‌లు ఇచ్చేవారని, అవి ఇప్పుడు పూర్తిగా ఆపేశారు. వీటిని పునరుద్ధరణ చేయాలని, ఉపాధి హామి శాఖకు పవన్ కల్యాణ్ వంటి వ్యక్తులు మంత్రులుగా ఉండి కూడా కూలీలు వేతనాలు ఇవ్వకపోవడం అన్యాయమని, ఉపాధి హామీకి రూ.లక్ష కోట్లు ఉన్న బడ్జెట్‌ను నరేంద్ర మోడీ ప్రభుత్వం దశలవారీగా రూ.62 వేల కోట్లుకు తగ్గించుకుంటూ వచ్చిందన్నారు. నిత్యవసర ధరలు, విద్యుత్, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, ధరల పెరుగుదలకు అనుగుణంగా కూలీల వేతనాలు మాత్రం పెంచడం లేదని, ఆదాని, అంబానీలకు లక్షల కోట్లు రాయితీలు ఇస్తున్నారు.. ఉపాధి హామీ కూలీలకు ఈ సంవత్సరం ఏడు రూపాయలు మాత్రమే పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది అత్యంత దుర్మార్గం ఉపాధి సంవత్సరంలో 200 రోజులు పని కల్పించి రోజు కూలి రూ.600లు కూలి ఇవ్వాలని ప్రభుత్వం ప్రకటించిన 307 రూపాయలు కూలీ కొలతలతో సంబంధం లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## యలమంచిలి పురపాలక సంఘంలో "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర"

# ఈ-వేస్ట్‌పై అవగాహన






**యలమంచిలి, ఏప్రిల్ 19 (జనస్వరం) :** స్థానిక పురపాలక సంఘ పరిధిలో ప్రతి నెల మూడో శనివారం జరుగు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ నెల అంశం అయినటువంటి ఈ- వేస్ట్ మేనేజ్మెంట్‌లో భాగంగా ఈ - వేస్ట్, దానిని నిర్వహించు విధానంపై అవగాహన కార్యక్రమం శనివారం ధర్మవరంలో చేపట్టారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా కనకమహాలక్ష్మి గుడి నుంచి కాకివాని వీధి, కాయగూరల బజార్ రోడ్ జంక్షన్ మీదుగా క్లబ్ రోడ్డు నుండి ఎస్సీ కాలనీ వరకు స్థానిక ప్రజాప్రతినిధులు కౌన్సిలర్ కొండబాబు, మున్సిపల్ సిబ్బంది, మెప్మ సిబ్బంది, సచివాలయ సిబ్బందితో అవగాహన ర్యాలీని చేపట్టారు. అనంతరం కమిషనర్ బీజేఎస్ రాజు అంబేద్కర్ విగ్రహం వద్ద అందరి చేత మానవహారం, ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వాడి పారేసిన ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల అనర్థాలను వివరిస్తూ కాలుష్య నివారణకు ఈ- వ్యర్థాలను బయట పార వేయకుండా మున్సిపల్ ఆఫీస్ వద్ద ఏర్పాటుచేసిన ఈ వేస్ట్ కలెక్షన్స్ సెంటర్‌కు అందించాలని కోరారు. అదేవిధంగా తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి అందించాలని, ప్లాస్టిక్ నిషేధం గురించి వివరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఆఫీసు వద్ద ఈ వేస్ట్ రకాలు, వాటి నిర్వహణపై ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బీజేఎస్ రాజు, మున్సిపల్ మేనేజర్ విజయ్ కుమార్, టీపీఓ శ్రీలక్ష్మి, శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, మున్సిపల్ ఏఈ గణపతి, సుబ్బారావు, మెప్మా సీఎంఎం పద్మ, అన్ని సచివాలయ సెక్రెటరీలు శానిటరీలు, మేస్త్రిలు, మెప్మా సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో శ్రీ ప్రకాష్ విద్యార్థుల ప్రతిభ





**పాయకరావుపేట, ఏప్రిల్ 19 (జనస్వరం) :** జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో శ్రీ ప్రకాష్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ శనివారం తెలిపారు. కె సత్య సాయి శ్రీనివాస్ భగవాన్ 77వ ర్యాంక్, డేవిడ్ జాన్సన్ దేవి 2948 ర్యాంక్‌ను సాధించారని తెలిపారు. జెఇఇ అడ్వాన్సుడుకు 23 మంది అర్హత సాధించారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె నరసింహారావు, ప్రిన్సిపల్ వివిఎస్ఎస్ భానుమూర్తి, అకడమిక్ ఇంఛార్జి డి.శ్రీ లక్ష్మి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

# ఎక్సైజ్ అధికారుల దాడుల్లో ముగ్గురు అరెస్టు







**పాయకరావుపేట, ఏప్రిల్ 19 (జనస్వరం) :** పాయకరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ అధికారులు శనివారం వివిధ ప్రాంతాల్లో దాడులు నిర్వహించి నాటుసారాతో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాసు ఆదేశాల మేరకు అధికారులు, సిబ్బంది ఈ దాడులు చేపట్టారు. ఈ దాడుల్లో రాజవరం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి 50 లీటర్లు నాటు సారాతో పట్టుబడ్డాడు. రాజానగరం గ్రామానికి చెందిన ఒక మహిళ 10 లీటర్లు నాటుసారతోనూ, పెదరాంభద్రపురం గ్రామానికి చెందిన ఒక మహిళ 6 లీటర్లు నాటుసారాతోనూ ఎక్సైజ్ అధికారులకు పట్టుబడ్డారు. ఈ దాడుల్లో 200 లీటర్లు బెల్లం ఊటను అధికారులు గుర్తించి ధ్వంసం చేశారు. నాటు సారాతో పట్టుబడిన ఈ ముగ్గురు వ్యక్తులను రిమాండ్ నిమిత్తం యలమంచిలి అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచి, కోర్టు ఆదేశాలు మేరకు జైలుకు తరలించామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాసు తెలిపారు. ఈ దాడుల్లో పాయకరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్లు కె మురళీ మోహన్ రావు, వి ఎల్ ప్రశాంతి, హెడ్ కానిస్టేబుళ్లు జి అప్పారావు, బి రమణ, కానిస్టేబుళ్లు డి నాగ శంకర్ రావు, ఆర్ జగన్నాథ, ఎన్ దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

# అరట్లకోటలో మందుగుండు సామగ్రి గోడౌన్ తనిఖీ



**పాయకరావుపేట, ఏప్రిల్ 19 (జనస్వరం) :** మండలంలోని అరట్లకోటలో కంభంపాటి వెంకట రమణకు చెందిన మందుగుండు సామగ్రి గోడౌన్ శనివారం అధికారుల బృందం తనిఖీ చేసింది. దీనిలో భాగంగా మందుగుండు సామగ్రి నిల్వ చేసిన గోడౌన్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. గోడౌన్‌లో ఎంత సరకు ఉంది, ఈ సరుకును ఎక్కడ నుంచి తీసుకొస్తున్నారని ఫైర్ వర్క్స్ యజమాని వెంకటరమణను ఆరా తీశారు. అనుమతి పత్రాలు, రికార్డులను పరిశీలించారు. గోడౌన్ యజమాని వెంకట రమణకు పలు సూచనలు చేశారు. ఈ తనిఖీలు నిర్వహించిన అధికారులు బృందంలో తహశీల్దార్ జి సత్యనారాయణ, సిఐ గంట్లాన అప్పన్న, పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీరు కచేరి, మండల పరిషత్ ఇఒపీఆర్డీ చక్కా చంద్ర శేఖరరావు, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ ఎల్ రాజేంద్రప్రసాద్, ఫైర్ ఆఫీసర్, లేబర్ ఆఫీసర్ ఎస్.వెంకటేశ్వరరావు, తూనికలు కొలతలు ఆఫీసర్ పాల్గొన్నారు.

# జీవీ ఎస్వి ఆర్ఎం మున్సిపల్ పాఠశాలలో జల పక్వాడ కార్యక్రమం

## విజయవంతంగా నిర్వహించిన హెచ్ఎం భవాని ప్రసాద్ రాయపూడి



**పాలకొల్లు, ఏప్రిల్ 19 (జనస్వరం) :** పట్టణ పరిధిలోని జీవీ ఎస్వి ఆర్ఎం మున్సిపల్ పాఠశాలలో జల పక్వాడ కార్యక్రమం శనివారం నిర్వహించారు. పట్టణ పరిధిలో జి విఎస్విఆర్యం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల అనుసరించి జల పక్వాడ కార్యక్రమలు ఈనెల 16 నుండి 23 వరకు జరుగుతాయని పాఠశాలహిత్యం రాయపూడి భవానీప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, పరిశుభ్రమైన నీరు, చేతులు కడుక్కోవడం. పరిశుభ్రత మొదలైన విషయాలు విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. హెచ్ఎం రాయపూడి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశమైనా సామాజిక ఆర్థిక అభివృద్ధి సాధించాలంటే నీరు అత్యంత అవసరమని, అటువంటి నీరును వృధా చేయకుండా కాపాడుకోవాలని సూచించారు. మానవ జీవనానికి, జీవనోపాధికి నీరు అవసరమనీ, నీరు లేనిదే మానవ అభివృద్ధి అసాధ్యమనీ చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పాఠశాల పరిసరాలను, ఆవరణలోని మొక్కల పెంపకం, మొక్కలకు నీరు పోయడం మొదలైన అంశాలను విద్యార్థులు ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో పియంసి చైర్మన్ కరణం పాపారావు, ఉపాధ్యాయులు చంద్రకళ, శశికళ, భవాని దుర్గ పాల్గొన్నారు

# "ఈస్టర్ పండుగ : పునరుత్థానం నుండి సంబరాల వరకు"

ఈస్టర్ పండుగ క్రైస్తవ మతంలో అత్యంత ముఖ్యమైన, ఆనందకరమైన పర్వదినం. ఈ పండుగ యేసుక్రీస్తు శిలువపై మరణించిన తరువాత మూడవ రోజున మరణం నుండి పునరుత్థానం చెందిన సంఘటనను స్మరించుకుంటుంది. ఈస్టర్ కేవలం మతపరమైన ఉత్సవం మాత్రమే కాదు, ప్రేమ, ఆశ, పునర్జన్మలను సూచించే సాంస్కృతిక, సామాజిక సంబరం కూడా. ఈ వ్యాసంలో ఈస్టర్ పండుగ యొక్క చరిత్ర, ప్రాముఖ్యత, ఆచారాలు, మరియు ప్రపంచవ్యాప్తంగా దీనిని జరుపుకునే విధానాలను వివరంగా తెలుసుకుందాం.

**ఈస్టర్ చరిత్ర :**

ఈస్టర్ పండుగ మూలాలు క్రైస్తవ మతంలోని న్యూ టెస్టమెంట్‌లో వివరించబడిన యేసుక్రీస్తు జీవితంతో ముడిపడి ఉన్నాయి. బైబిల్ ప్రకారం, యేసు క్రీస్తు శిలువపై ఆరోపణకు గురై, మరణించి, మూడవ రోజున సమాధి నుండి తిరిగి లేచారు. ఈ సంఘటనను "పునరుత్థానం" (Resurrection) అంటారు, ఇది క్రైస్తవ విశ్వాసంలో కేంద్ర బిందువు. ఈ సంఘటన క్రీ.శ. 30-33 సంవత్సరాల మధ్య జెరూసలెంలో జరిగినట్లు చారిత్రక ఆధారాలు సూచిస్తున్నాయి.

ఈస్టర్ అనే పదం ఇంగ్లీష్‌లో "Eastre" లేదా "Eostre" అనే ఆంగ్లో-సాక్సన్ దేవత పేరు నుండి ఉద్భవించిందని కొందరు చరిత్రకారులు భావిస్తారు. ఈ దేవత వసంత ఋతువు, పునర్జన్మలతో సంబంధం కలిగి ఉంది. అయితే, క్రైస్తవ సంప్రదాయంలో ఈస్టర్ పూర్తిగా యేసు పునరుత్థానానికి సంబంధించినది. ఈ పండుగను ప్రపంచవ్యాప్తంగా వివిధ పేర్లతో జరుపుకుంటారు, ఉదాహరణకు, తెలుగులో "పునరుత్థాన ఆదివారం" లేదా "ఈస్టర్", స్పానిష్‌లో "Pascua", ఫ్రెంచ్‌లో "Pâques" అని పిలుస్తారు.

**ఈస్టర్ తేదీ.. లెంట్ కాలం :**

ఈస్టర్ ఒక నిర్దిష్ట తేదీన జరుపుకోబడదు, బదులుగా చంద్ర క్యాలెండర్ ఆధారంగా నిర్ణయించబడుతుంది. ఇది సాధారణంగా వసంత ఋతువులో (మార్చి లేదా ఏప్రిల్ నెలలో) మొదటి పౌర్ణమి తరువాత వచ్చే ఆదివారం జరుపుకోబడుతుంది. 2025లో, ఈస్టర్ ఆదివారం ఏప్రిల్ 20న వస్తుంది. ఈస్టర్‌కు ముందు 40 రోజుల కాలం "లెంట్" (Lent) అని పిలువబడుతుంది, ఇది యేసు ఎడారిలో 40 రోజులు ఉపవాసం చేసిన సమయాన్ని సూచిస్తుంది. ఈ కాలంలో క్రైస్తవులు పశ్చాత్తాపం, ఉపవాసం, ప్రార్థనలు, దానధర్మాల ద్వారా తమను తాము ఆత్మీయంగా సిద్ధం చేసుకుంటారు. లెంట్ కాలం యాష్ వెడ్నెస్డే (Ash Wednesday)తో ప్రారంభమై, ఈస్టర్ ఆదివారంతో ముగుస్తుంది.




**ఈస్టర్ పండుగ ప్రాముఖ్యత :**

ఈస్టర్ క్రైస్తవులకు కేవలం ఒక పండుగ కాదు, ఇది వారి విశ్వాసం మూలస్తంభం. యేసు పునరుత్థానం మరణంపై విజయం, పాపం నుండి విముక్తి, శాశ్వత జీవన హామీని సూచిస్తుంది. ఈ సందేశం క్రైస్తవులకు ఆశ, ధైర్యం, మరియు దైవభక్తిని అందిస్తుంది. ఈస్టర్ ప్రపంచవ్యాప్తంగా ఆనందం, సామరస్యం, క్షమాపణల సందర్భంగా జరుపుకోబడుతుంది. ఈ పండుగ సామాజికంగా కూడా కుటుంబ సమావేశాలు, స్నేహితులతో సంబరాలు, దానధర్మ కార్యక్రమాల ద్వారా ప్రజలను ఒకచోట చేరుస్తుంది. ఈస్టర్ గుడ్లు, బన్నీలు, పూలు వంటి చిహ్నాలు వసంత ఋతువు, కొత్త జీవనం, సంతానోత్పత్తిని సూచిస్తాయి.

**ఈస్టర్ ఆచారాలు :**

ఈస్టర్ పండుగ జరుపుకునే విధానం ప్రపంచవ్యాప్తంగా విభిన్నంగా ఉంటుంది, కానీ కొన్ని సాధారణ ఆచారాలు ప్రతిచోటా కనిపిస్తాయి.

1. ఈస్టర్ గుడ్లు (Easter Eggs) : గుడ్లు కొత్త జీవనం, పునర్జన్మను సూచిస్తాయి. ఈస్టర్ సందర్భంగా గుడ్లను రంగులతో అలంకరించి, వాటిని దాచి, పిల్లలు వెతకడం ఒక ఆనందకరమైన ఆటగా మారింది. కొన్ని చోట్ల గుడ్డు పగలగొట్టే ఆటలు కూడా ఆడతారు.

2. ఈస్టర్ బన్నీ : ఈస్టర్ బన్నీ కొత్త జీవనాన్ని సూచిస్తుంది, ఎందుకంటే కుందేలు సంతానోత్పత్తికి చిహ్నం. పాశ్చాత్య దేశాల్లో ఈస్టర్ బన్నీ గుడ్లు దాచుతుందని, పిల్లలు వాటిని వెతుకుతారని ఒక సంప్రదాయం ఉంది.

3. చర్చి సేవలు : ఈస్టర్ ఆదివారం ఉదయం ప్రత్యేక ప్రార్థనలు, కీర్తనలు, హోలీ కమ్యూనియన్‌తో చర్చిలలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతాయి. కొన్ని చోట్ల రాత్రిపూట "ఈస్టర్ విజిల్" అనే కొవ్వొత్తుల సేవ జరుగుతుంది.

4. విందు (Feast) : లెంట్ కాలంలో ఉపవాసం ముగిసిన తరువాత, ఈస్టర్ రోజున కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి విందు జరుపుకుంటారు. గొర్రె మాంసం, హాట్ క్రాస్ బన్స్, చాక్లెట్ గుడ్లు, కేకులు ఈ సందర్భంలో సాధారణంగా తింటారు.

5. పుష్పాలంకరణ : లిల్లీ పూలు, ట్యూలిప్‌లు వంటి పూలతో చర్చిలు, ఇళ్లను అలంకరిస్తారు. లిల్లీ పూలు స్వచ్ఛత, పవిత్రతను సూచిస్తాయి.

**ప్రపంచవ్యాప్తంగా ఈస్టర్ జరుపుకునే విధానం :**

భారతదేశం : భారతదేశంలో క్రైస్తవ సమాజం చర్చి సేవలు, కుటుంబ సమావేశాలు, ఈస్టర్ గుడ్ల అలంకరణ ద్వారా ఈ పండుగను జరుపుకుంటుంది. గోవా, కేరళ, ఈశాన్య రాష్ట్రాలలో ఈస్టర్ ఘనంగా జరుగుతుంది.

అమెరికా : వైట్ హౌస్ వద్ద ఈస్టర్ ఎగ్ రోల్ ఒక ప్రసిద్ధ సంప్రదాయం. పిల్లలు గుడ్లను గడ్డిపై గడిపే ఆటలు ఆడతారు.

స్పెయిన్ : స్పెయిన్‌లో "సెమనా సాంటా" (Holy Week) సందర్భంగా ఊరేగింపులు, యేసు శిలువ దృశ్యాలను పునర్నిర్మించే కార్యక్రమాలు జరుగుతాయి.

గ్రీస్ : గ్రీస్‌లో ఈస్టర్ రాత్రి అర్ధరాత్రి సమయంలో కొవ్వొత్తులతో చర్చిలో ప్రార్థనలు, ఆనందకరమైన గంటల శబ్దాలతో సంబరాలు జరుగుతాయి.

**ఈస్టర్ సందేశం :**

ఈస్టర్ పండుగ కేవలం మతపరమైన ఉత్సవం మాత్రమే కాదు, ఇది మానవాళికి ఆశ, క్షమాపణ, సామరస్యం సందేశాన్ని అందిస్తుంది. ఈ సందర్భంలో ప్రజలు ఒకరినొకరు క్షమించుకోవడం, ప్రేమను పంచుకోవడం, సమాజంలో ఐక్యతను పెంపొందించడం జరుగుతుంది. ఈస్టర్ గుడ్లు, బన్నీలు, పూలు వంటి చిహ్నాలు కొత్త ఆరంభాలను, జీవన శక్తిని సూచిస్తాయి.

**ముగింపు :**

ఈస్టర్ పండుగ క్రైస్తవులకు ఆధ్యాత్మిక పునర్జన్మ సందర్భం అయినప్పటికీ, దీని సందేశం సార్వత్రికం. ఇది మానవ జీవితంలో ఆశావాదం, ప్రేమ, కొత్త అవకాశాలను సూచిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ సంస్కృతులు, సంప్రదాయాలతో ఈ పండుగ జరుపుకోబడుతుంది, కానీ దాని మూల సందేశం పునరుత్థానం, ఆనందయిఅందరినీ ఒకచోట చేరుస్తుంది. ఈ ఈస్టర్ సందర్భంగా, మనం కూడా మన జీవితంలో కొత్త ఆరంభాలను స్వీకరిద్దాం, ప్రేమను, శాంతిని పంచుకుందాం.

**తోట నిర్మలాజ్యోతి**
**అనలిస్టు**

# గోవుల గడ్డీ తిన్నారు

- గోశాలలోని ఆవులను ఒంగోలులో అమ్మారు
- మాజీ డైరెక్టర్ హరినాథరెడ్డి అక్రమాలు ఎన్నో
- టీటీడీ, గోశాలలోని అవినీతిపై ఏసీబీ విచారణకు సీఎంను కోరుతాం
- టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు



**తిరుపతి(టీటీడీ), ఏప్రిల్ 19 (జనస్వరం) :** గత ఐదేళ్లలో తిరుపతిలోని ఎస్వీ గోశాలలో గోవులకు పెట్టే గడ్డిని సైతం తినేశారని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అన్నారు. వారం రోజులుగా కొందరు మీడియాలో, సోషల్ మీడియాలో గోశాలపై పనిగట్టుకొని అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. శనివారం గోశాలను ఆయన సందర్శించారు. గోవులను పరిశీలించి వాటికి అందిస్తున్న దాణా, నీరు తదితర విషయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 2022-2024 నడుమ రెండేళ్ల పాటు టీటీడీ గోసంరక్షణ సభ్యుడిగా ఉన్న కోటి శ్రీధర్‌ను సంప్రదించామని, ఆయన చెప్పిన విషయాలు విస్తుపోయేలా ఉన్నాయన్నారు. గోశాలలోని గోవులను ఒంగోలులో అమ్మారని, అడగడానికి శ్రీధర్ వస్తే అప్పటి గోశాల డైరెక్టర్ హరినాథరెడ్డి కనీసం అనుమతి కూడా ఇవ్వలేదని చెప్పారు. కోర్టులో పిల్ దాఖలు చేస్తామని బెదిరింపులు వస్తున్నాయని, దీనితో పాటు గత ఐదేళ్ల కాలంలో స్వామివారి నిధుల అవకతవకలపై కూడా పిల్ వేయాలన్నారు. గతంలో పింక్ డైమండ్‌పై కోర్టులో కేసు వేశారని, ఆ కేసు పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఈ 10 నెలల కాలంలో టీటీడీలో ఎలాంటి అవినీతి జరగలేదని హామీ ఇస్తానన్నారు. గోశాల డైరెక్టర్‌గా పనిచేసిన హరినాథరెడ్డి అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. టీటీడీ, గోశాలలో జరిగిన అవినీతి, అక్రమాలపై సీఎంను కలిసి ఏసీబీ విచారణ చేయాలని కోరనున్నట్లు వెల్లడించారు. జనతా పార్టీ నాయకుడు సుబ్రహ్మణ్యస్వామి వాఖ్యలపై స్పందిస్తూ.. టీటీడీ అంటే ఒంటి కాలుపై వచ్చే ఆయన కేసు వేస్తామంటున్నారని, గత ఐదేళ్లలో టీటీడీలో జరిగిన అవినీతిపై కూడా కేసు వేయాలని డిమాండ్ చేశారు. టీటీడీలో మొదటి విడత అన్యమతస్తులపై చర్యలు ప్రారంభించామని, త్వరలో మరికొందరిపై చర్యలుంటాయని తెలిపారు. ఆలిండియా గో రక్షక్ దళ్ వ్యవస్థాపకుడు కోటి శ్రీధర్ మాట్లాడుతూ.. టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తనను గోశాల గోసంరక్షణ కోసం రెండేళ్ల వ్యవధితో నియమించారన్నారు. అప్పట్లోనే హరినాథరెడ్డి గోశాలలోకి ఎవరినీ రానివ్వకుండా చేశారన్నారు. రూ.5 కోట్ల విలువైన గడ్డి కొని రూ.8 కోట్ల వరకూ బిల్లులు పెట్టారని, మందులతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసిన గోవుల్లో భారీ అవినీతి చేశారని, ఈ విషయాన్ని వైవీ సుబ్బారెడ్డికి కూడా చెప్పినట్లు వివరించారు. గోశాలలో దూడలకు లెక్కలు లేవని ఆరోపించారు. గోవులు రకరకాల కారణాలతో మరణిస్తుంటాయని, దానిని రాజకీయం చేయడం మంచిది కాదన్నారు. టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాశ్ రెడ్డి, శాంతారాం, నరేష్ కుమార్, గో రక్షక్ దళ్ అధ్యక్షుడు కాలు సింగ్, గోశాల ఇన్‌చార్జి డైరెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం విజయవంతం

- లవిడి లక్ష్మీపురం గ్రామంలో కూటమి ప్రభుత్వ వినూత్న కార్యక్రమానికి గ్రామస్తుల ఘన స్వాగతం




**పాలకొండ, ఏప్రిల్ 20 (జనస్వరం) :** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం లవిడి లక్ష్మీపురం గ్రామంలో ఘనంగా నిర్వహించబడింది. గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, గ్రామాన్ని పరిశుభ్రంగా మార్చడంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు జామి అనిల్ మాట్లాడుతూ "ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. స్వచ్ఛత పట్ల ప్రజల్లో అవగాహన పెంచుతూ, ఇతర గ్రామాలకు? ఆదర్శంగా నిలిచే విధంగా పని చేయాలి," అన్నారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలోని ప్రధాన వీధులు, ప్రాముఖ్యమైన ప్రాంతాలు శుభ్రపరిచే కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టారు. గ్రామస్థుల సానుకూల స్పందన, అధికారుల చొరవ, పట్టుదలతో నిర్వహించిన శ్రమదానం ద్వారా ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలిచింది. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో లవిడి లక్ష్మీపురం గ్రామం ముందుండటం గర్వకారణంగా మారింది.

## వైసీపీ నేత ఫ్యాక్టరీలో భారీగా పేలుడు పదార్థాలు

డిటోనేటర్లు, జిలెటిన్ స్టిక్స్ స్వాధీనం.. ఇద్దరిపై కేసు

**మార్టూరు, ఏప్రిల్ 19 (జనస్వరం) :** బాపట్ల జిల్లాకు చెందిన వైసీపీ నేత దాసం హనుమంతరావుకు చెందిన గ్రానైట్ ఫ్యాక్టరీతో పాటు అతనికి చెందిన గోడౌన్‌లో భారీగా పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం చేపట్టిన తనిఖీల్లో మార్టూరు మండలం నాగరాజుపల్లి పంచాయతీ పరిధిలో గోడౌన్‌లో మూడు రకాలైన జిలెటిన్ స్టిక్స్, డీఎఫ్, ఓడీలు, ఇతర మందుగుండు సామగ్రి దాదాపుగా 10 టన్నులు, బల్లికురవ మండలం కొణిదెనలోని గ్రానైట్ ఫ్యాక్టరీలో 2,300 ఎలక్ట్రానిక్ డిటోనేటర్స్ (ఈడీ)లు పోలీసులు గుర్తించినట్లు తెలిసింది. దాసం హనుమంతరావుతో పాటు మరొకరిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## అభ్యర్థుల వయోపరిమితి పెంచాలని ఆదేశించలేం

అది పూర్తిగా అధికారుల పరిధిలోని వ్యవహారం: హైకోర్టు



**అమరావతి, ఏప్రిల్ 19 (జనస్వరం) :** ఉద్యోగల భర్తీ విషయంలో అభ్యర్థుల వయోపరిమితి పెంచాలని న్యాయస్థానాలు అదేశించలేవని హైకోర్టు తేల్చిచెప్పింది. నిబంధనల రూపకల్పన, వయోపరిమితి పెంపు పూర్తిగా నియామక అథారిటీ పరిధిలోని వ్యవహారమని పేర్కొంది. ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఆర్ట్ ఎడ్యుకేషన్ పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల భర్తీ విషయంలో గరిష్ఠ వయోపరిమితి పెంచేలా ఆదేశాలు ఇవ్వాలంటూ దాఖలైన వ్యాజ్యాన్ని కొట్టివేసింది. ఈ మేరకు హైకోర్టు సింగిల్ జడ్జి ఇటీవల తీర్పు ఇచ్చారు. వైఎస్సార్ కడప జిల్లాలోని ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఆర్ట్ ఎడ్యుకేషన్ పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల భర్తీ విషయంలో గరిష్ఠ వయోపరిమితి పెంచేలా ఆదేశాలు ఇవ్వాలంటూ ఎంజేహెచ్ వినయ్‌బాబు, మరో ముగ్గురు 2012లో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై ఇటీవల తుదివిచారణ జరిపిన సింగిల్ జడ్జి.. పిటిషన్‌ను కొట్టివేశారు.

## వైసీపీపై అభిమానంతోనే

# పోస్టులు పెట్టా

- పూసపాటిరేగ, అనకాపల్లి పోలీస్ స్టేషన్లలో హాజరైన నటి శ్రీరెడ్డి

**పూసపాటిరేగ, ఏప్రిల్ 19 (జనస్వరం) :** అనుచిత వ్యాఖ్యల కేసులో నటి శ్రీరెడ్డి శనివారం విజయనగరం జిల్లా పూసపాటిరేగ, అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్లలో విచారణకు హాజరయ్యారు. పూసపాటిరేగలో సీఐ జి.రామకృష్ణ, అనకాపల్లిలో సీఐ టీవీ విజయ్‌కుమార్ విచారణ అధికారులుగా వ్యవహరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై సోషల్ మీడియా వేదికగా శ్రీరెడ్డి చేసిన వాఖ్యలపై నెల్లిమర్ల నగరపంచాయతీ కౌన్సిలర్ కింతాడ కళావతి 2024, డిసెంబరు 13న నెల్లిమర్ల పోలీసస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నవంబరు 13న తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొణతాల రత్నకుమారి అనకాపల్లి టౌన్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసులు నమోదు చేసిన పోలీసులు... ఈ ఏడాది ఫిబ్రవరి 2న చెన్నెలో ఉంటున్న శ్రీరెడ్డికి నోటీసులు అందజేశారు. దీనిపై కోర్టును ఆశ్రయించిన ఆమె... శనివారం మధ్యాహ్నం పూసపాటిరేగ, రాత్రి అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్లలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ల వద్ద తన న్యాయవాదులతో కలసి విచారణకు హాజరయ్యారు. విచారణకు పిలిచినప్పుడు హాజరు కావాల్సి ఉంటుందని శ్రీరెడ్డికి పోలీసులు స్పష్టం చేశారు.

# ప్రధాని పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

- కలెక్టర్ డీకే బాలాజీ
- గన్నవరం విమానాశ్రయంలో అధికారులతో సన్నాహక సమావేశం



**గన్నవరం, ఏప్రిల్ 19 (జనస్వరం) :** ప్రధాని మోదీ పర్యటనకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గన్నవరం విమానా శ్రయంలో శనివారం ఎస్పీ ఆర్.గంగాధరరావు, జేసీ గీతాంజలి శర్మతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ మే 2వ తేదీన అమరావతిలో రాజధాని నిర్మాణ పనులు పునఃప్రారంభం సందర్భంగా గన్నవరం విమానా శ్రయానికి వస్తున్నారని చెప్పారు. అధికారుల ందరూ సమన్వయంతో పనిచేసి ఎలాంటి లోటు పాట్లు లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాల న్నారు. ప్రధానితో పాటు పలువురు గవర్నర్‌లు, ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు విమానాశ్రయానికి రానున్నారని చెప్పారు. జిల్లాలో వారు పర్యటించే ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రోటోకాల్ ప్రకారం గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా పర్యవేక్షించాలని చెప్పారు. నిర్ధేశిత ప్రాంతల్లో మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. కంట్రోల్ విభాగం, అంతర్జాలం కనెక్షన్‌లు ఏర్పాటు చేసి పరిస్థితులను బట్టి ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు. ప్రముఖులు విమానాశ్రయానికి వస్తున్న నేపథ్యంలో ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా వీలైనంత తొందరగా ముందుగానే విమానాశ్రయం చేరుకునే విధంగా అన్ని మార్గాల్లో సమాచారం ఇవ్వాలన్నారు. వచ్చే ప్రముఖులకు రవాణా, వసతి ఏర్పాట్లు పక్కాగా చేయాల న్నారు. బ్లూ పుస్తకం ప్రకారం తాత్కాలిక ప్రధాన మంత్రి కార్యాలయ సెటప్‌ను ఎస్పీజీ వారు వచ్చాక చర్చించి ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో ఏ విధులు నిర్వహిం చాలో త్వరలో చెబుతామన్నారు. పాములు పట్టేవారి పేర్లు వివరాల జాబితా పోలీసుల ఆమోదం కోసం ముందుగా అందజేయాలన్నారు. ప్రముఖులు విమానాశ్రయం నుంచి విజయ వాడ, అమరావతికి చేరుకునే మార్గాల్లో రాకపోకలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎస్పీ ఆర్.గంగాధరరావు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు వారి తరపున ఎవరినైన వివిధ పనుల కోసం నియమిం చుకుంటే వారి పూర్తి వివరాలు అందజేసి గుర్తింపు కార్డులు పొందాల న్నారు. గుడివాడ ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం, డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ శర్మిష్ట, ఆర్‌అండ్‌బీ అధికారి లోకేష్, ఆర్టీవో శ్రీనివాస్, డీఎస్‌వో పార్వతి, డీఎఫ్‌వో సునీత, విమానాశ్రయ సహాయ మేనేజర్ శ్రీలేఖ, డీఎస్పీ చలసాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.